అధికారంలోకి వస్తే నరికేస్తాం, చంపేస్తాం, పెట్టుబడి దారులను తరిమేస్తాం అని బెదిరించే పార్టీలు మనకెందుకు?అలాంటి రాజకీయ పార్టీ ఐడియాలజీని ప్రజలు అర్థం చేసుకోండి. ఇలాంటి పార్టీలు సమాజానికి దూరం కావాలి. పేదల ప్రయోజనాల కోసమే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సుపరిపాలన అందేలా చర్యలు తీసుకుంటున్నాం.



**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**

శుక్రవారం 24.04.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 2 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

# ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ పెట్టుబడుల పండుగే

- అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా మారుస్తాం
- 160 గిగా వాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంలో 50 శాతానికి పైగా సాధించాం
- విద్యుత్ భారాన్ని భరిస్తున్నాం... విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తున్నాం
- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నాం
- రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌కు చెందిన రెండు ప్లాంట్లకు సీఎం చంద్రబాబు భూమిపూజ





**అనకాపల్లి(జర్నలిస్ట్ ఫైల్):** ప్రజలపై విద్యుత్ భారాన్ని వేయకుండా... ఆ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని... అలాగే విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జాతి నిర్మాణంలో భాగంగా రెన్యూవబుల్ ఎనర్జీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని సీఎం చెప్పారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జెడ్ చింతువలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థకు చెందిన రెండు ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు గురువారం భూమిపూజ నిర్వహించారు. రూ.5,400 కోట్లతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాంబిల్లి పెట్టుబడులు పెట్టనుంది. సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టు పనులకు సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారు. రూ.4,200 కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, రూ.1200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టును రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ రెండు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 2100 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."అనకాపల్లి జిల్లా భారీ పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోంది. పెట్టుబడుల్లో ఈ జిల్లా భారత్‌లోనే అగ్రస్థానానికి చేరుతుంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ సంస్థ 6.5 గిగావాట్ల ఇన్ గాట్ సోలార్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి జిల్లా వెనుకబడిన ప్రాంతం. కానీ ఇప్పుడు ఆ జిల్లానే అత్యంత సంపద కలిగిన ప్రాంతంగా మారింది. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుంది. కేంద్ర మాజీమంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు సుమంత్ సిన్హా ఈ సోలార్ వేఫర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాన్ని ఎంచుకుని వ్యాపారం మొదలు పెట్టారు... ఇప్పుడు పెట్టుబడులు పెట్టడానికి ఏపీని ఎంచుకున్నారు. రెన్యూ ఎనర్జీ కేంద్ర కార్యాలయాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయాలని ఆ సంస్థను కోరుతున్నాను. రెన్యూ ఎనర్జీనే కాదు... జాతీయ అంతర్జాతీయ సంస్థలను ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నాం. ఏపీలో పెట్టుబడులు పెడితే సురక్షితంగా ఉంటాయి. ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా.

మిగతా 2లో...

## రాష్ట్రానికి రెవెన్యూ ఎర్నింగ్ సిటీగా అమరావతి



- తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా రాజధాని నిర్మాణాలు
- హైరైజ్, ఐకానిక్ నిర్మాణాలపై ప్రత్యేక ప్రణాళిక
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 60వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం
- ముఖ్యమంత్రితో సమావేశమైన బిట్స్ పిలానీ ప్రతినిధులు

**2027 విద్యాసంవత్సరం నుంచి బిట్స్ పిలానీ అడ్మిషన్లు**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రానికి ఆదాయాన్ని ఆర్జించే రెవెన్యూ ఎర్నింగ్ సిటీగా అమరావతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మిగతా 2లో...

## ప్రభుత్వాసుపత్రుల్లో 'ఏఐ' వైద్యం

- వైద్య సేవలు, పనితీరు ఆధారంగా ఎంపిక చేసే ఉత్తమ అంకుర సంస్థలకు నగదు ప్రోత్సాహకాలు
- అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సంస్థకు రూ.కోటి 'వర్క్ ఆర్డర్'
- మరో 12 సంస్థలకు రూ. 5 లక్షల నుంచి రూ. లక్ష వరకు అందచేత..
- ప్రత్యేక కమిటీ ద్వారా ఆవిష్కరణల పనితీరుపై అధ్యయనం, ఉత్తమ సంస్థల ఎంపిక
- ఫలితాల వివరాల వెల్లడికి త్వరలో ప్రత్యేక సదస్సు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలోని 18 ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు అందించే వైద్య సేవల్లో ప్రయోగాత్మకంగా కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా ప్రవేశపెట్టిన నూతన ఆవిష్కరణ (అంకుర సంస్థలు) ద్వారా సానుకూల ఫలితాలు కనిపించాయి. రోగులకు వైద్య సేవలు అందించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంకుర సంస్థలను వైద్య ఆరోగ్య శాఖ త్వరలో ఎంపిక చేయబోతుంది. 4 కేటగిరిల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చే అంకుర సంస్థలకు (మొత్తం 12) కూటమి ప్రభుత్వం రూ.5 లక్షలు, రూ.3 లక్షలు, రూ.2 లక్షల చొప్పున కలిపి మొత్తం రూ.40 లక్షలను ప్రోత్సాహకాల కింద త్వరలో ఇవ్వబోతుంది. అలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచే ఒక అంకుర సంస్థకు మాత్రం కోటి రూపాయల విలువచేసే 'వర్క్ ఆర్డర్' ఇస్తారు. ఇందుకు సంబంధించిన చర్యలను ఐటీ డిపార్టుమెంటు ఆగస్టు, 2025 జారీచేసిన జీఓ నెంబరు 33 ప్రకారం అధికారులు తీసుకోనున్నారు. ఈ అంకుర సంస్థ ద్వారా రోగులకు అత్యాధునిక విధానంలో వైద్య సేవలు అందాయి. గడించిన ఈ అనుభవంతో భవిష్యత్తులో క్రమంగా ప్రభుత్వం ఆసుపత్రుల్లో ఏఐ ఆధారిత సేవలను విస్తృతం చే సేందుకు "ఏపీ మేడ్ టెక్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ " విధానం ఉపయోగపడనుశీది. ఈ విధానాన్ని కొనసాగిశీచాలని యోచిస్తున్నారు.

మిగతా 2లో...

## జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఏపీ

- స్వయంప్రతిపత్తి, స్వావలంబన దిశగా అడుగులు
- ఫలితాన్నిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రణాళికలు
- గుడ్ గవర్నెన్స్, ఉమెన్ ఫ్రెండ్లీలో జాతీయ స్థాయిలో మొదటి స్థానం
- రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ లోనూ నంబర్ వన్ స్థానం
- సంస్కరణలతో వ్యవస్థల బలోపేతం
- పారదర్శక విధానాలతో పల్లెల్లో అభివృద్ధి వెలుగులు

2లో



## 2029 నాటికి మహిళా రిజర్వేషన్లు ఖాయం

- రాజకీయ వాగ్దానం కాదు.. మహిళా రిజర్వేషన్ ఒక ఆశయం
- మహిళా సాధికారతకు మోదీ ప్రభుత్వం పెద్దపీట
- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తోంది ప్రతిపక్షాలే
- సవరణ బిల్లుపై కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్పష్టత.

2లో





## ర్యాంప్ అమలులో ఏపీ అగ్రగామి

- మంత్రి కొండపల్లితో ప్రపంచ బ్యాంక్ బృందం సమీక్ష.
- ఎంఎస్ఎంఈల బలోపేతమే లక్ష్యం
- ఏపీ తీరుపై ప్రపంచ బ్యాంక్ హర్షం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌లో ర్యాంప్ కార్యక్రమం అమలు తీరును సమీక్షించేందుకు ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల బృందం, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తోంది. ఈ నేపథ్యంలోనే వీరు గురువారం మంగళగిరిలోని ఏపీ ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏపీ ఎంఎస్ఎంఈ, సెర్ప్ , ఎన్ఆర్ఐ సంబంధాల మరియు సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈఓ మిస్టర్ విశ్వ మనోహరన్‌తో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో మంత్రి కొండపల్లి ర్యాంప్ ప్రోగ్రామ్ ద్వారా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటన్న చర్యలను వివరించారు.

మిగతా 3లో...

## పారిశ్రామిక అభివృద్ధిపై అధ్యయనం



**సింగపూర్ (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ మంత్రుల సింగపూర్ శిక్షణ, స్టడీ టూర్ మూడో రోజు కూడా కొనసాగింది. పారిశ్రామిక అభివృద్ధి, స్మార్ట్ ఎస్టేట్‌ల నిర్మాణం, గ్రీన్ ప్రాజెక్టుల అమలు, సుస్థిర పాలన వంటి అంశాలపై మంత్రుల బృందం విస్తృతంగా అధ్యయనం చేసింది.

సింగపూర్‌లో పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసే ప్రభుత్వ సంస్థ జేటీసీ కార్పొరేషన్‌ను మంత్రుల బృందం సందర్శించింది. పారిశ్రామిక వాడల అభివృద్ధి, ఆధునిక సాంకేతికతతో కూడిన స్మార్ట్ ఎస్టేట్‌ల నిర్మాణం, పర్యావరణహిత గ్రీన్ ప్రాజెక్టులను ప్రోత్సహించడంలో జేటీసీ కార్పొరేషన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు అక్కడి అధికారులు వివరించారు.

జురాంగ్ ఐలాండ్, వన్-నార్త్, చంగీ బిజినెస్ పార్క్, పుంగోల్ డిజిటల్ డిస్ట్రిక్ట్ వంటి కీలక ప్రాజెక్టుల అభివృద్ధిలో జేటీసీ కార్పొరేషన్ నిర్వహించిన పాత్రను అధికారులు మంత్రులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే తరహాలో పారిశ్రామిక వాడల అభివృద్ధి, స్మార్ట్ ఎస్టేట్‌ల నిర్మాణం, గ్రీన్ ప్రాజెక్టుల అమలుపై మంత్రులు అధ్యయనం చేశారు.

సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం, నెట్‌వర్కింగ్ కార్యక్రమంలో కూడా మంత్రులు పాల్గొన్నారు.

మిగతా 3లో...



## రాబోయే రోజుల్లో ఆర్టీసీలో ఇక అన్నీ ఏసీ బస్సులే!

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు తీపికబురు చెప్పారు. రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నామని, భవిష్యత్తులో ఆర్టీసీలో కేవలం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. సామాన్యుడికి కూడా విలాసవంతమైన ప్రయాణాన్ని చేరువ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనకాపల్లి లో జరిగిన సభలో ఆయన రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏసీ బస్సుల్లో కేవలం డబ్బున్న వారు మాత్రమే ప్రయాణించాలనే నిబంధన ఎక్కడా లేదన్నారు. పేద ప్రజలు కూడా ఎంతో గౌరవంగా, హాయిగా ఏసీ బస్సుల్లో ప్రయాణించాలన్నదే తన కోరిక అని తెలిపారు.

మిగతా 3లో...

## రికార్డుల వేట.. ఓట్ల జాతర



- బెంగాల్‌లో ఉద్రిక్తతల మధ్యే 91.78% రికార్డు ఓటింగ్
- తమిళనాడులో 85 శాతంతో చరిత్ర!
- స్టాలిన్ వర్సెస్ విజయ్.. మమత వర్సెస్ సువేందు
- హోరాహోరీగా ముగిసిన పోలింగ్ సమరం.
- 500 ఫిర్యాదులు.. సిబ్బంది సస్పెన్షన్లు
- బెంగాల్ రికార్డు పోలింగ్‌లో హైడ్రామా!

3

**తమిళనాడు(జర్నలిస్ట్ ఫైల్) :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. మొత్తం 234 నియోజకవర్గాలకు ఒకే విడతలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 4వేల 23 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సాయంత్రం 6 గంటల వరకు 84.29 శాతం పోలింగ్ నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటర్లు భారీగా తరలివచ్చి ప్రజాస్వామ్య పండుగలో పాల్గొన్నారు. ఎండ వేడి సైతం లెక్కచేయకుండా ఓటర్లు లైన్లలో బారులు తీరి ఓట్లు వేశారు. 2011లో నమోదైన 78.29 శాతమే ఇప్పటివరకు

మిగతా 3లో...

## ఏపీ శాశ్వత రాజధానిగా అమరావతి




3లో

- అధికారికంగా 'కొత్త మ్యాప్' విడుదల

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా 'అమరావతి' ని గుర్తిస్తూ తాజాగా ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రానికి సంబంధించి కొత్త మ్యాప్‌ను విడుదల చేసింది. భారత పార్లమెంట్ ఆమోదించిన చట్టబద్ధతతో అమరావతికి ఈ హోదా దక్కింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు-2026కు భారత పార్లమెంట్ ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే.

## 2029 నాటికి మహిళా రిజర్వేషన్లు ఖాయం




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తీవ్రంగా ఎండగట్టారు. గురువారం విజయవాడలో జన ఆక్రోశ పేరుతో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ఎన్డిఏ కూటమి నేతలతో కలిసి ఆయన మాట్లాడారు.... ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టాక మహిళా సాధికారతకు పెద్దపీట వేశారని, అందులో భాగంగానే 'నారీ శక్తి వందనం' చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా ముందుకు తెచ్చారని పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించాలనేది మోదీ ప్రభుత్వ దృఢ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు.

గత మూడు దశాబ్దాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్లను కేవలం ఎన్నికల హామీలకే పరిమితం చేశాయని, కానీ 2014 తర్వాత మోదీ ప్రభుత్వం ఈ విషయంలో చిత్తశుద్ధితో అడుగులు వేసిందని శ్రీనివాస వర్మ తెలిపారు. 2023 మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి నరేంద్ర మోడీ నాయకత్వానికే దక్కుతుంది అని ఆయన అన్నారు. 33% రిజర్వేషన్ సవరణ బిల్లును 2029 నుండి అమలు చేయడం కోసం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు రకరకాల సాకులు చెబుతూ అడ్డుకున్నాయని ధ్వజమెత్తారు. కేవలం 54 ఓట్ల తేడాతో బిల్లును ఓడించి, దేశవ్యాప్త మహిళల ఆశలను కాంగ్రెస్ దెబ్బతీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పితృస్వామ్య భావజాలం ఉన్న పార్టీలు మహిళలు రాజకీయంగా ఎదగకూడదనే కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, సవర్ణ బిల్లు ఆమోదం పొందకపోవడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఇప్పటికైనా ఆ పార్టీలు గ్రహించి మహిళా సవరణ బిల్లుకు మద్దతు పలకాలి అని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కోరారు. 2034 వరకు ఆగకుండా, 2029 ఎన్నికల నాటికే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం డిలిమిటేషన్ ప్రక్రియను చేపడుతోందని వివరించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరగడం వల్ల అన్ని ప్రాంతాలకు, మహిళలకు సమాన అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కేవలం 12.6 శాతం మందే మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారని, ఈ సంఖ్య పెరగాలంటే రిజర్వేషన్లు తప్పనిసరని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న టీడీపీ నేత గద్దె అనురాధ మాట్లాడుతూ.. మహిళా సాధికారతలో ప్రపంచ దేశాల జాబితాలో భారత్ వెనుకబడి ఉండటానికి గత ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. జనసేన నేత పోతిరెడ్డి సునీత మాట్లాడుతూ.. మహిళలు నిర్ణయాధికారంలోకి వచ్చినప్పుడే అసలైన అభివృద్ధి సాధ్యమని, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషీధా రాజు, మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో 'ఏఐ' వైద్యం

(మొదటి పేజీ తరువాయి)




వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించిన 'ఏపీ మెడ్ టెక్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రకటనకు అనుగుణంగా 297 అంకుర సంస్థల నుంచి దరఖాస్తులు రాగా మూడు అంచెల పరిశీలన అనంతరం 18 సంస్థలను వైద్య ఆరోగ్య శాఖ ఎంపికచేసింది. డయాగ్నస్టిక్ టూల్స్ కేటగిరి, పోర్టబుల్ పాయింట్ ఆఫ్ కేర్ కేటగిరి, స్మార్ట్ మానిటరింగ్ అండ్ వేరిబుల్స్ కేటగిరి (శరీరానికి ఉప పరికరాలు అమర్చి), రిమోట్ కేర్ టెలిమెడిసన్ కేటగిరిల వారీగా ఈ అంకుర సంస్థలు ప్రభుత్వాసుపత్రుల్లో తమ సేవలను అందించాయి.

**ఏకకాలంలో 18 అంకుర సంస్థల ద్వారా సేవల ప్రయోగం దేశంలోనే తొలిసారి.. :** దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో ఏకకాలంలో వైద్య సేవల్లో అంకుర సంస్థల ద్వారా వైద్య సేవలను రోగులకు అందుబాటులోనికి తెచ్చినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ కారణంగానే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ అంకుర సంస్థల ద్వారా రోగులకు అందించిన వైద్య సేవలు, వాటి ఫలితాలను అనుభవపూర్వకంగా తెలుసుకునేందుకు అవకాశం లభించినందున భవిష్యత్తులో ఏఐ ఆధారిత సేవల వినియోగంపై నిర్ణయాలు తీసుకోవడానికి వీలు ఏర్పడిందని తెలిపారు. ఈ అంకుర సంస్థలు పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వాసుత్రుల్లో అందించిన వైద్య సేవలు, వాటి ఫలితాలను త్వరలో క్యాథ్ కమిటీ (కమిటీ ఫర్ అప్లైడ్ టెక్నాలజీస్ ఇన్హెల్త్) ముందు నేరుగా వివరిస్తాయని వెల్లడించారు. వీటికి అనుగుణంగా ఉత్తమ సంస్థల ఎంపిక జరుగుతుంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగే సదస్సులో వైద్య సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాటికి నగదు ప్రోత్సాహకాలను అందచేస్తారు. కమిటీ (కమిటీ ఫర్ అప్లయిడ్ టెక్నాలజీస్ ఇన్హెల్త్)లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఐసీఎంఆర్ డైరెక్టర్, ఏఐజీ, హైదరాబాద్, ఇతర ప్రముఖ సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు.

**ఫలితాలిలా.. :** ఈ అంకుర సంస్థలు ఫిబ్రవరిలో ప్రారంభించి మార్చి నెలాఖరులోగా మొత్తం 37 రోజుల వ్యవధిలో 12,677 మంది రోగులకు వైద్యుల సమక్షంలో సేవలు అందించాయి. ప్రధానంగా 7,433 మందికి పరీక్షలు చేసి, 15%-25% మందికి టీబీ ప్రాథమిక దశలో ఉన్నట్లు ఓ అంకుర సంస్థ గుర్తించింది. మరో అంకుర సంస్థ 1,200 మందిని స్క్రీన్ చేయగా 34 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయాలని, పది మందికి గ్లాకోమా సమస్య ఉందని వెల్లడైంది. ఇంకో అంకుర సంస్థ సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయగా 15 మందిలో అనుమానిత లక్షణాలు కనిపించాయి పార్వతీపురం, మన్యం జిల్లాల్లో ఇంకో అంకుర సంస్థ పరీక్షలు చేసినప్పుడు 30 మంది నవజాత శిశువుల్లో శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. కర్నూలు జిల్లాల్లో గుండె సశీబంధించి 323 మందికి పరీక్షలు చేయగా 2.17% మందికి గుండె పనితీరులో రకరకాల సమస్యలు ఉన్నట్లు తేలింది. అలాగే.. 2,100 మంది రోగులతో వైద్యులు ఏఐ స్క్రైబ్ ద్వారా మాట్లాడినందున సాధారణ సమయాల్లో కంటే 70% వరకు సమయం ఆదా అయింది. టీబీ ఉన్న వారికి ఆర్టీపీసీఆర్ పరీక్షలు, పెయిన్ మేనేజ్మెంట్, నవజాత శిశువులకు రెస్పిరేటరీ సపోర్టు అందించడం, తల్లి గర్భంలో ఉన్న శిశువుల కదలికలు (ముఖ్యంగా గుండె పనితీరు, ఇతర) అంకుర సంస్థలు గమనించాయి. విశాఖ, అనంతపురం, గుంటూరు, పాడేరు, కర్నూలు, కాకినాడ జీజీహెచ్, విజయవాడ, అనంతపురం జీజీహెచ్, తిరుపతి రుయా, విశాఖలోని మానసిక వైద్యశాల, వెస్ట్ గోదావరిలోని చాగల్లు పీహెచ్సీ, తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరం ఉప ఆరోగ్య కేంద్రం, తెనాలి జిల్లా ఆసుపత్రి, పార్వతీపురం జిల్లా ఆసుపత్రి, విశాఖలోని విక్టోరియా ఆసుపత్రి, ఇతర చోట్ల అంకుర సంస్థలు తమ ఆవిష్కరణలను ప్రదర్శించాయి.

**ఏఐ ఆవిష్కరణల ఫలితాలు అందరికీ తెలిపేందుకు వీలుగా.. :** ఈ ఆవిష్కరణల ద్వారా వచ్చిన ప్రయోజనాల గురించి అమరావతిలో త్వరలో జరిగే సదస్సు ద్వారా వైద్య ఆరోగ్య శాఖలో ప్రతి డిపార్టుమెంటు వారికి వివరించనున్నారు. అన్ని జిల్లాల నుంచి ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్లను పిలిపించబోతున్నారు. వైద్య విద్యార్థులు, బోధకులు, ఇతర వర్గాల వారిని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్నారు. నేషనల్ హెల్త్ అథారిటీ, ఇ-హెల్త్ స్టారప్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్, ఐఐటీ కాన్పూర్, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు కూడా సదస్సుకు హాజరుకావాలని వైద్య ఆరోగ్య శాఖ ఆహ్వానాలు పంపబోతుంది.

# ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ పెట్టుబడుల పండుగే

(మొదటి పేజీ తరువాయి)

గడచిన 22 నెలల్లో 802 ఎంఓయూలు చేసుకున్నాం... వాటిపై నిరంతరం సంప్రదింపులు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనుమతులు ఇస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ద్వారా సుపరిపాలన అందిస్తున్నాం. 2019-24 మధ్య పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు భయపడ్డారు. వేధింపులు, అవినీతి పెద్ద ఎత్తున జరిగింది. 2024లో మీరు వేసిన ఒక్క ఓటుతో ప్రజల్లో అభద్రత, ఆందోళనను తొలగించాం. ఎన్డీఏ బ్రాండ్‌తో ఏపీలో విశ్వాసం తిరిగి వచ్చింది. పరిశ్రమలకు, పెట్టుబడులకు భరోసా వచ్చింది. పారిశ్రామిక వేత్తలకు సహకరిస్తూ భూములు ఇచ్చిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఉత్తరాంధ్రలో ప్రతి రోజూ పెట్టుబడుల పండుగ. ఈ నెల 28 తేదీన 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం. జూలైలో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రాబోతోంది. లారస్ ల్యాబ్ రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ముందుకు వస్తోంది. ప్రధాని మోదీ సహకారంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. రైల్వే జోన్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. విశాఖ-రాజమహేంద్రవరం మధ్య కార్గో కోసం నాలుగు రైల్వేలైన్ల స్పీడ్ రైల్ కారిడార్ వస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇతర రాష్ట్రాల నుంచే ఇక్కడికి వచ్చి ఉపాధి పొందే పరిస్థితి తెస్తాం. ఈ రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌తో నన్ను విశ్వసించిన యువతకు ఉద్యోగాలు వస్తున్నాయి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**రెన్యూవబుల్ ఎనర్జీతో జాతి నిర్మాణం :** "అభివృద్ధి సూచికల్లో విద్యుత్ వినియోగం కూడా ఓ భాగం. ఎంత విద్యుత్ వినియోగిస్తే అంత అభివృద్ధి సాధించినట్టే. అందుకే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. గత పాలకులు విధ్వంసం చేసిన ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మాణం చేయాలన్న లక్ష్యంతోనే కూటమి ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెన్యూ ఎనర్జీ వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. రాంబిల్లిలో సౌర ఫలకాలు తయారవుతాయి. విద్యుత్ సంస్కరణల్ని ప్రారంభించింది మేమే. ఆ ఫలితాలు అందరికీ అందుతున్నాయి. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి



చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 90 గిగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా పనులు గ్రౌండ్ అయ్యాయి. రూ.5.95 లక్షల కోట్లు ఈ రంగంలో పెట్టుబడులు వచ్చాయి., ఎంఓయూలు సిద్ధమైపోయాయి. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోంది. గ్రీన్ ఈవీ వాహనాలు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాం. ఆర్టీసీ కూడా 1,050 బస్సులు తీసుకువస్తోంది. భవిష్యత్తులో ఆర్టీసీ బస్సులన్నీ ఈవీ బస్సులే. పేదలకు కూడా ఆర్టీసీ బస్సుల్లో తిరిగే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తాం. రాష్ట్రంలో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతీ ఇంటిపైనా విద్యుత్ ఉత్పత్తి కోసం పీఎం సూర్యఘర్ కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలి. 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అటు రైతులు కూడా పీఎం కుసుమ్ కింద సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఎక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్ అక్కడే వాడుకునే పరిస్థితి ఉంటే ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా ఉండవు. రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి అంటే... జాతి నిర్మాణమే. అలాంటి మంచి కార్యక్రమానికి సహకరిస్తున్న రెన్యూ సంస్థను అభినందిస్తున్నాను. ప్రస్తుతం యుద్ధం జరుగుతోంటే... గ్యాస్ కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దేశీయంగానే విద్యుత్ ఉత్పత్తి సహా ఇతర అంశాల్లో మనం ముందంజలో ఉంటే... అంతర్జాతీయంగా వచ్చే ఇబ్బందులను తట్టుకునే పరిస్థితి ఉంటుంది. అందుకే ప్రధాని మోదీ రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారు."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**గత ప్రభుత్వ తప్పులను సరి చేస్తున్నాం... :** "పేదల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు సుపరిపాలన అందేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యుత్ రంగం సహా వివిధ వ్యవస్థల్లో గత ప్రభుత్వ తప్పిదాలు సరి చేస్తున్నాం. 2019-24లో పీపీఏలు రద్దు చేసి, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థను ధ్వంసం చేశారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం కట్టాల్సి వచ్చింది. ప్రజలపై రూ. 32 వేల కోట్ల భారాన్ని గత పాలకులు వేశారు. ట్రూ ఆప్ ఛార్జీలు పేరుతో భారీగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారు. గత పాలకులు వేసిన ట్రూ ఆప్ ఛార్జీలను... మేం చరిత్రలో తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేశాం. దీంతో పాటు ట్రూ అప్ భారాన్ని కూడా ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ.15,795 కోట్లు ఛార్జీల భారం పెంచకుండా ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే నిలబెట్టుకుంటున్నాం. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాం... విద్యుత్ ఛార్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచం. గత పాలకులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చారు. వాటిని రీషెడ్యూలు చేస్తున్నాం. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నాం. రాజధాని అమరావతి నిర్మాణంతో రాష్ట్ర దశాదిశ మారుతుంది. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ సహా 9 జిల్లాలు, అమరావతి కేంద్రంగా పశ్చిమగోదావరి నుంచి ప్రకాశం వరకూ, తిరుపతి కేంద్రంగా రాయలసీమ అంతటా వివిధ రీజియన్లుగా అభివృద్ధి చేస్తాం. 2047 స్వర్ణాంధ్రతో హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం"అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**హత్యలు చేస్తారు... సాక్షుల్ని బెదిరిస్తారు... :** "మంచి కార్యక్రమాలు... శుభ దినాల్లో కూడా తప్పుడు పనులు చేసే వారిని... దుర్మార్గులను గుర్తు చేసుకోవాలి. అలాంటి వారి విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి కాబట్టి... చెప్పాల్సి వస్తోంది. నేరాలు ఘోరాలు చేసే ఓ పార్టీ రాష్ట్రంలో అరాచకాలు చేస్తోంది. వివేకా హత్య తరహాలోనే కడపలో దస్తగిరి అనే వ్యక్తిని హత్య చేశారు. జగన్ మోహన్ రెడ్డి మేనమామకు ప్రధాన అనుచరుడు ఆస్తుల కోసం పెద్ద దస్తగిరిని చంపేశారు.

డబ్బు కోసం, ఆస్తుల కోసం సొంత మనుషుల్ని సైతం కడతేర్చే కిల్లర్ పార్టీ అది. ఇలాంటి మోసగాళ్లపై నిరంతరం కన్నేసే ఉంచుతున్నాం. ప్రస్తుతం నేరస్థులతో రాజకీయం చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. డ్రైవర్‌ను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని ఎమ్మెల్సీగా చేశారు. ఇప్పుడు మళ్లీ అతనే సాక్షుల్ని బెదిరించే స్థాయికి చేరాడు. అలాంటి రాజకీయ పార్టీ ఐడియాలజీని ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇలాంటి పార్టీలు సమాజానికి దూరం కావాలి. అధికారంలోకి వస్తే నరికేస్తాం, చంపేస్తాం, పెట్టుబడి దారులను తరిమేస్తాం అని బెదిరించే పార్టీలు మనకెందుకు..? అయినా వాళ్ల బెదిరింపులకు కాలం చెల్లింది. ఫ్లెక్సీలకు రక్తాభిషేకాలు చేసి అభద్రతా భావం సృష్టించే వాళ్లు రాజకీయాల్లో అవసరమా...? రాష్ట్రంలో మంచి జరుగుతోంటే... కిల్లర్ పార్టీకి ఫ్రస్టేషన్ పెరిగిపోతోంది. నాడు ఉత్తరాంధ్రలో ప్రొక్లయినర్ తో కూల్చివేతలు జరిగేవి. నేడు అవే ప్రొక్లయినర్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. నాడు ఉత్తరాంధ్ర ప్రాంతంలో భూములను కబ్జాలు చేశారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారు. కానీ నేడు అవే భూముల్లో ప్రపంచ స్థాయి కంపెనీలు వస్తున్నాయి... రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నాయి... శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రకృతి వనరులు దోచిన పాలకులకు... ప్రకృతి వనరులను సంపదగా మార్చే ప్రభుత్వాలకు మధ్యనున్న తేడాను ప్రజలంతా గమనించాలి."అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా, జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి రెవెన్యూ ఎర్నింగ్ సిటీగా అమరావతి

(మొదటి పేజీ తరువాయి)

రాజధానిలో చేపట్టే నిర్మాణాలు ఐకానిక్ గా ఉండటంతో పాటు తెలుగుదనం ఉట్టిపడేలా సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉండాలని సూచనలు చేశారు. సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి అధ్యక్షతన 60వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. రాజధాని నిర్మాణంలో భాగంగా చేసిన వివిధ ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ సమావేశం ఆమోదాన్ని తెలియచేసింది. అమరావతిని హరిత, నీలి నగరంగా, లివబుల్ సిటీగా నిర్మిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. బిట్స్ పిలానీ లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల క్యాంపస్ లతో అమరావతి నగరం ఓ కీలకమైన విద్యా కేంద్రంగా నిలుస్తుందని సీఎం వ్యాఖ్యానించారు. రాజధాని ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాలని.. నగరాన్ని విజయవాడతో అనుసంధానించేందుకు కృష్ణా నదిపై నిర్మించే బ్రిడ్జిని ఐకానిక్ గా నిర్మించాలన్నారు. ఏపీ గవర్నమెంటు కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా చేపట్టే అసెంబ్లీ లాంటి భవనాలను సందర్శించే వారికి అద్భుతమైన అనుభూతి కలిగేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. రాజధాని ప్రాంతంలో చేపట్టే ప్రతీ ప్రభుత్వ కార్యాలయం పూర్తిగా సద్వినియోగం కావటంతో పాటు వినూత్న డిజైన్లు ఉండాలని సూచనలు చేశారు. రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రక్రియపై కార్యాచరణ మొదలు పెట్టాలన్నారు.

**ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా రాజధాని :** ఆంధ్రప్రదేశ్ కు ఓ గ్రోత్ ఇంజన్ గా అమరావతి ఉండాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ రంగాల్లో పెట్టుబడులతో పాటు ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా మారాలన్నారు. రాజధానిలో నిర్మించే ఎత్తైన, ఐకానిక్ భవనాల నిర్మాణానికి సంబంధించి ఓ ప్రత్యేక ప్రణాళిక ఉండాలన్నారు. నవ నగరాలతో పాటు నగర విస్తరణకు సంబంధించి భవిష్యత్ ప్రణాళికలు కూడా ఉండాలన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోనే స్థలాలు కేటాయించాన్నారు. నీరు, విద్యుత్ సరఫరా లాగే డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థ ద్వారా భవనాలకు చల్లదనం అందేందుకు అవసరమైన ప్రణాళికలు చేయాలన్నారు. నీరు, విద్యుత్, గ్యాస్ అవసరాలన్నీ ప్రజలకు డక్ట్ ల ద్వారా సరఫరా జరిగేలా చూడాలన్నారు.

**60 వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో వివిధ అంశాలకు ఆమోదం:** అమరావతి క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వ్యయం చేసేందుకు పాలనానుమతి ఇచ్చేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. అమరావతి సచివాలయ, జీఏడీ, హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో ఫాసేడ్, గ్లేజింగ్, క్లాడింగ్ పనులు చేపట్టేందుకు గానూ రూ.2540 కోట్ల వ్యయం చేసేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. ఏపీ శాసనసభ భవనంలో వివిధ సివిల్ స్ట్రక్చర్ పనులకు గానూ రూ.798 కోట్లను వ్యయం చేసేందుకు అథారిటీ ఆమోదం తెలియచేసింది. ఎల్పీఎస్ జోన్ 11లో రోడ్లు, డ్రైన్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల లాంటి మౌలిక సదుపాయాలను చేపట్టేందుకు ఆమోద ముద్ర వేసింది. రాజధానిలో 220 కేవీ లైన్స్ రీరూటింగ్ చేసేందుకు కూడా అనుమతి మంజూరు చేసింది. 2వ దశ ఎల్పీఎస్ గ్రామాల్లో రైతులకు యాన్యుటీ, పెన్షన్ మంజూరు కోసం నిబంధనల్లో మార్పు చేసేందుకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.40 వేల చొప్పున, జరీబుకు రూ.60 వేలకు కౌలును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే ప్రతీ ఏటా మెట్ట భూములకు రూ.3 వేల చొప్పున, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున పదేళ్ల పాటు పెంపునకు ఆమోదం తెలిపింది. రాజధానిలో వివిధ సంస్థలకు భూములను కేటాయిస్తూ మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలియచేసింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెబీకి అమరావతి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లో 1.78 ఎకరాల భూమిని కేటాయించేందుకు అంగీకారం తెలిపింది. స్వామి నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ కు ఏర్పాటుకు వేర్వేరు చోట్ల 4.23 ఎకరాల భూమి కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. అత్యవసర సేవల విభాగం అగ్నిమాపక శాఖకు రాయపూడి వద్ద 2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. డీఏవీ పాఠశాలకు నెక్కల్లు వద్ద వద్ద 3 ఎకరాలు, ఆప్కాబ్ కు రాయపూడి వద్ద 0.49 ఎకరాలను కేటాయించేందుకు




ఆమోదం తెలియచేసింది.

**ఏఐ క్యాంపస్ గా బిట్స్ పిలాని :** అంతకుముందు బిట్స్ పిలాని సంస్థ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. రాజధాని ప్రాతంలో నిర్మిస్తున్న బిట్స్ పిలాని క్యాంపస్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రికి వివరించారు. రాజధానిలో నిర్మిస్తున్న క్యాంపస్ లో క్వాంటం, ఏఐ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు బిట్స్ పిలాని ప్రతినిధులు తెలిపారు. 2027 నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రికి తెలియచేశారు. రాజధాని ప్రాంతంలోని క్యాంపస్ సహా సంస్థ విస్తరణ కోసం రూ.250 కోట్ల మేర వ్యయం చేయనున్నట్టు వెల్లడించారు. మూడు దశల్లో బిట్స్ పిలాని అమరావతి క్యాంపస్ నిర్మిస్తున్నామని.. మొత్తం 10 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసించేలా క్యాంపస్ నిర్మాణం జరుగుతుందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం క్వాంటం టెక్నాలజీ రంగంలో స్టార్టప్ లను ప్రోత్సహించేలా ఈ క్యాంపస్ లో ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో పురపాలక, సీఆర్డీఏ, ఆర్థిక, అటవీ, ఏజీసీఐఎల్ అధికారులు హాజరయ్యారు

# జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఏపీ

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** స్థానిక సంస్థలు స్థానిక ప్రభుత్వాలుగా మారాలి... స్వయం ప్రతిపత్తి, స్వావలంబనతో ముందుకు సాగాలి... పల్లెలు జాతీయ సమగ్రత, సుస్థిరతకు మూల కేంద్రాలు కావాలి... ఇవీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు స్వీకరించిన ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ నిర్దేశించుకున్న లక్ష్యాలు. గత ప్రభుత్వ విధానాలతో పూర్తిగా నిర్వీర్యం అయిన పంచాయతీరాజ్ వ్యవస్థకు పునరుజ్జీవం పోస్తూ, ప్రతి అడుగులో పారదర్శకతతో కూడిన పాలన, సరికొత్త సంస్కరణలు అమలు చేసిన పవన్ కళ్యాణ్ 22 నెలల కాలంలో ఆ దిశగా ఎన్నో అడుగులు ముందుకు వేశారు. గ్రామీణ పాలనలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారు. ఈ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిలో ఒక చారిత్రాత్మక దశకు చేరువయ్యింది. ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతి అడుగులో అపూర్వ విజయాలు అందుకుంటోంది. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ర్యాంకింగ్స్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 24వ స్థానం నుంచి నంబర్ వన్ స్థానానికి చేరుకుంది. రెండేళ్లలో సాధించిన అద్భుతం ఇది.

**గ్రామ సభలు చారిత్రాత్మక ఘట్టం :** పల్లెలే దేశాభివృద్ధికి పట్టుగొమ్మలన్న మహాత్ముడి గ్రామ స్వరాజ్యస్ఫూర్తితో పవన్ కళ్యాణ్ మౌలిక సదుపాయాలు కల్పన, పారదర్శకతతో కూడిన పాలన, గ్రామాల బలోపేతంపై దృష్టి సారిస్తూ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. 2024 ఆగస్టు 23వ తేదీన ఒకే రోజు 13,326 గ్రామాల్లో ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ రికార్డు అందుకుంది. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశాల ద్వారా రూ.4,500 కోట్ల ఉపాధి హామీ పనుల ప్రణాళికకు రూపకల్పన చేశారు. గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో పల్లెల అభివృద్ధి దశగా అడుగులు వేశారు.

**ఉద్యోగులకు పదోన్నతుల ఉత్సాహం :** స్తబ్దతతో కూడిన పాలనా వ్యవస్థలో ఉత్సాహాన్ని నింపేందుకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల ప్రక్రియను చేపట్టారు. సుమారు 10 వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారు. అత్యంత పారదర్శకతతో చేపట్టిన ఆ ఘట్టం రాష్ట్ర పంచాయతీరాజ్ చరిత్రలో మరపురాని ఘట్టంగా మన్ననలు అందుకుంది. ఈ పదోన్నతులు పొందిన వారిలో పీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఎంపీడీఓలు, డీడీఓలు, జెడ్పీ సీఈవోలు ఉన్నారు. దీని ద్వారా ఉద్యోగస్తులు నిర్లిప్తత వీడి సమర్థవంతంగా విధులు నిర్వహించేలా చేశారు.

**మౌలిక వసతులు, గ్రామీణ అనుసంధానం :** గిరి శిఖర గ్రామాలకు బాటలు వేసిన "అడవి తల్లి బాట", పల్లెపండుగ వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల పండుగ జరిగింది. రూ. 3,853 కోట్లు వెచ్చించి 6,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 1,331 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించారు. రూ. 1,005 కోట్లు వెచ్చించి 625 గిరిజన ఆవాసాలను కలుపుతూ 1,049 కిలోమీటర్ల రహదారులు నిర్మిస్తున్నారు. రోడ్లు రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో రాకపోకలు సులభతరంగా మారాయి. ఎన్నో గిరిజన గ్రామాలు డోలీ రహితంగా మారాయి.

**వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛ సంకల్పం :** గ్రామీణ పారిశుధ్య నిర్వహణలో మ్యాజిక్ డ్రెయిన్స్, స్వచ్ఛ రథాల ద్వారా విప్లవాత్మక అడుగులు వేశారు. ఈ రెండు వినూత్న కార్యక్రమాలు గ్రామాల్లో పారిశుధ్యాన్ని మరోస్థాయికి తీసుకువెళ్లాయి. మురుగును మాయం చేసి, భూగర్భ జలాలను పెంపొందించే మ్యాజిక్ డ్రెయిన్ల ద్వారా సాధారణ సిమెంటు డ్రెయిన్లతో పోలిస్తే సుమారు 80 శాతం ఖర్చు ఆదా అవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న 625 స్వచ్ఛ రథాలు పొడి చెత్త సేకరణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పిచడంతో పాటు ఆదాయాన్ని అందిస్తోంది.

**గ్రామీణోపాధికి జీవం పోస్తున్న చర్యలు :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేవలం పనికి ఆహార పథకంగా కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధిని మెరుగుపర్చే కార్యక్రమంగా పవన్ కళ్యాణ్ తీర్చిదిద్దారు. గోకులం షెడ్లు, నీటి తొట్టెల నిర్మాణం ద్వారా పాడి రైతుకి అండగా నిలచారు. ఫారం పాండ్స్ నిర్మించి రైతుకి దిగుబడి సాయం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 375 కోట్లు కేటాయించి 21,567 గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి చేశారు. 15,000 నీటి తొట్టెలు, 1,06,788 ఫారం పాండ్స్ నిర్మించి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

**డిజిటల్ పాలనతో పారదర్శకత :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మస్టర్ల అవకతవకలకు చెక్ పెడుతూ సాంకేతికత సాయంతో ముఖ ఆధారిత గుర్తింపు ప్రక్రియ తీసుకువచ్చారు. స్వర్ణ పంచాయత్ పోర్టల్ ద్వారా పాలనలో పారదర్శకత పెరిగింది. ఈ పోర్టల్ ద్వారా రూ. 1,000 కోట్ల ఆదాయపు పన్ను నగదు రహిత చెల్లింపులు జరగడమే అందుకు నిదర్శనం. అంతే కాదు 13,350 పంచాయతీలను స్వతంత్ర పాలనా యూనిట్లుగా తీర్చిదిద్దారు. పాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 77 డీడీఓ కార్యాలయాలు ఏర్పాటు చేశారు.

**జాతీయ స్థాయి అవార్డుల్లో సంచలనం :** జాతీయ స్థాయి పంచాయతీ అవార్డులలో పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ విభాగం విశేష ప్రతిభ



కనబరిచింది. మహిళా స్నేహపూర్వక పంచాయతీ విభాగంలో తిరుపతి జిల్లాకు చెందిన బొక్కసంపాళెం గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. సుపరిపాలన విభాగంలో విశాఖపట్నం జిల్లాలోని శృంగవరం గ్రామ పంచాయతీ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. పేదరిక నిర్మూలన మరియు మెరుగైన జీవనోపాధి విభాగంలో వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన చెమ్ముళ్లపల్లి గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం దక్కింది. స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల విభాగంలో ప్రకాశం జిల్లాలోని గుండమాల గ్రామ పంచాయతీ తృతీయ స్థానాన్ని పొందింది. మండలం లేదా బ్లాక్ స్థాయిలో అందించే ప్రతిష్టాత్మక నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారానికి గాను చిత్తూరు జిల్లాలోని కుప్పం మండలం జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచింది.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నిరంతర సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు చేరే వరకు పని చేస్తుంది. గ్రామాలకు నిర్మిస్తున్న రోడ్లతో స్వయం సమృద్ధ వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామన్న పవన్ కళ్యాణ్ ఆలోచనలు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రగతి పథంలో అగ్రగామిగా నిలుపుతోంది.

# రాబోయే రోజుల్లో ఆర్టీసీలో ఇక అన్నీ ఏసీ బస్సులే!



(మొదటి పేజీ తరువాయి)

ఆ దిశగానే రాబోయే రోజుల్లో ఆర్టీసీలో అన్ని సాధారణ బస్సుల స్థానంలో ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**రాష్ట్రంలో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లు.. :** ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 5,000 ఛార్జింగ్ స్టేషన్ల ను ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్రకటించారు. దీంతో కాలుష్యం తగ్గడమే కాకుండా, రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం పెరిగిందని వివరించారు. ఇప్పటి వరకు సుమారు రూ. 5.95 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని వెల్లడించారు. ఆ పెట్టుబడులతో దాదాపు 4.76 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ర్యాంప్ అమలులో ఏపీ అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎస్ఎంఈ అభివృద్ధిలో ఫార్మలైజేషన్ (క్రమబద్ధీకరణ), మార్కెట్ లింకేజీలు, డిజిటల్ గవర్నెన్స్ గురించి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రైజ్' ప్రోగ్రామ్, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయుటకు కావల్సిన చర్యలను తీసుకున్నట్టు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 19 ఎంఎస్ఎంఈ పార్కులు అందుబాటులోకి రాగా... మరో 82 పార్కులు నిర్మాణ దశల్లో ఉన్నాయని... ఇవి కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తాయని మంత్రి చెప్పారు. వివిధ అవగాహనా కార్యక్రమాలతో పాటు ఎంటర్‌ప్రైజ్ పోటీతత్వాన్ని మెరుగుపరిచే చర్యల ద్వారా ర్యాంప్ అమలులో రాష్ట్రం పురోగతిని ప్రతినిధుల బృందానికి మంత్రి వివరించారు. ప్రపంచ బ్యాంక్ బృందం రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ఫలితాల ఆధారిత విధానాన్ని మెచ్చుకుంది. ర్యాంప్ కింద సాధించిన పురోగతిపై వారు సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు ఈ కార్యక్రమాల అమలులో ఏపీ అగ్రగామిగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ర్యాంప్ భారత ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అంకిత పాండే, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు ఆదర్శ్ కుమార్, హర్ష్ ఝుంజారియా, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు డాక్టర్ మిలన్ శర్మ, డాక్టర్ అతుల్ ఇనామ్దార్, ఎంఎస్ఎంఈ నుంచి డాక్టర్ శంకర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

# ఏపీ శాశ్వత రాజధానిగా అమరావతి

(మొదటి పేజీ తరువాయి)

దేశ చరిత్రలో ఒక రాష్ట్ర రాజధానిని ఖరారు చేస్తూ పార్లమెంట్‌లో చట్టం రావడం ఇదే మొదటిసారి. ఈ బిల్లు ప్రకారం, జూన్ 2, 2024 నుంచి అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గుర్తిస్తూ శాశ్వత చట్టబద్ధత కల్పించారు. దీంతో గతంలో ఉన్న మూడు రాజధానుల అంశానికి పూర్తిగా ముగింపు పలికినట్లయింది.

28 జిల్లాలతో సరికొత్త ఆంధ్రప్రదేశ్..

తాజాగా విడుదల చేసిన అధికారిక మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ జిల్లాల పునర్వ్యవస్థీకరణ ను కూడా స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రంలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేయడంతో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. ఈ మ్యాప్‌లో అమరావతిని రాజధానిగా గుర్తించడంతో పాటు, కొత్త జిల్లాల సరిహద్దులను కూడా అధికారికంగా నిర్ధారించారు. కేంద్ర ప్రభుత్వం కూడా భారత అధికారిక పటంలో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అప్‌డేట్ చేసింది. సర్వే ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం విడుదలైన ఈ మ్యాప్ ఇప్పుడు దేశవ్యాప్తంగా అధికారిక పరిపాలన అవసరాలకు అందుబాటులోకి రానుంది. ఈ పరిణామంపై అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రికార్డుల వేట.. ఓట్ల జాతర

(మొదటి పేజీ తరువాయి)

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక పోలింగ్ శాతం కాగా ఆ రికార్డు ఈసారి బద్దలైంది. సాయంత్రం 6 గంటల వరకు 84.29 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తర్వాత తమిళనాడులో ఓటర్ల సంఖ్య 6.41 కోట్ల నుంచి 5.73 కోట్లకు తగ్గడం గమనార్హం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తమిళనాడులో అత్యధిక శాతం పోలింగ్ నమోదైంది.

తమిళనాడులోని వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో రాజకీయ ప్రముఖులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. సీఎం స్టాలిన్ చెన్నైలోని జేబీఏఎస్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఆయన కుమారుడు, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఇతర కుటుంబ సభ్యులు కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎఖ అధినేత విజయ్ చెన్నైలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. విజయ్‌ను చూసేందుకు భారీగా అభిమానులు గుమిగూడారు. ఈ క్రమంలో పోలీసులు భారీ బందోబస్తు మధ్య విజయ్‌ను అక్కడి నుంచి తరలించారు. మైలాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చెన్నైలో ఓటు వేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం శివగంగ జిల్లాలోని కారైకుడిలో ఓటు వేశారు. తమిళనాడులో డీఎంకే-కాంగ్రెస్ కూటమి భారీ విజయాన్ని సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఎన్డీయే అమీతుమీ తేల్చుకుంటున్నాయి. ఈసారి అనూహ్యంగా నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే కూడా ఎన్నికల్లో దిగడంతో తమిళనాడు శాసనసభ ఎన్నికలు మరింత రసవత్తరంగా మారాయి. మే 4న ఓట్లు లెక్కింపు జరగనుంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. మొత్తం 234 నియోజకవర్గాలకు ఒకే విడతలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 4వేల 23 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సాయంత్రం 6 గంటల వరకు 84.29 శాతం పోలింగ్ నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటర్లు భారీగా తరలివచ్చి ప్రజాస్వామ్య పండుగలో పాల్గొన్నారు. ఎండ వేడి సైతం లెక్కచేయకుండా ఓటర్లు లైన్లలో బారులు తీరి



ఓట్లు వేశారు. 2011లో నమోదైన 78.29 శాతమే ఇప్పటివరకు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక పోలింగ్ శాతం కాగా ఆ రికార్డు ఈసారి బద్దలైంది. సాయంత్రం 6 గంటల వరకు 84.29 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తర్వాత తమిళనాడులో ఓటర్ల సంఖ్య 6.41 కోట్ల నుంచి 5.73 కోట్లకు తగ్గడం గమనార్హం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తమిళనాడులో అత్యధిక శాతం పోలింగ్ నమోదైంది.

తమిళనాడులోని వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో రాజకీయ ప్రముఖులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. సీఎం స్టాలిన్ చెన్నైలోని జేబీఏఎస్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఆయన కుమారుడు, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఇతర కుటుంబ సభ్యులు కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎఖ అధినేత విజయ్ చెన్నైలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. విజయ్‌ను చూసేందుకు భారీగా అభిమానులు గుమిగూడారు. ఈ క్రమంలో పోలీసులు భారీ బందోబస్తు మధ్య విజయ్‌ను అక్కడి నుంచి తరలించారు. మైలాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చెన్నైలో ఓటు వేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం శివగంగ జిల్లాలోని కారైకుడిలో ఓటు వేశారు. తమిళనాడులో డీఎంకే-కాంగ్రెస్ కూటమి భారీ విజయాన్ని సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఎన్డీయే అమీతుమీ తేల్చుకుంటున్నాయి. ఈసారి అనూహ్యంగా నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే కూడా ఎన్నికల్లో దిగడంతో తమిళనాడు శాసనసభ ఎన్నికలు మరింత రసవత్తరంగా మారాయి. మే 4న ఓట్లు లెక్కింపు జరగనుంది.

**బెంగాల్‌లో ఓట్ల జాతర: తొలి విడతలో 91.78 శాతం రికార్డు పోలింగ్! :** బంగాల్‌లో చెదురుమదురు ఘటనల మధ్య తొలివిడతలో రికార్డ్ స్థాయి పోలింగ్ నమోదైంది. సాయంత్రం 6గంటల వరకు 91.78శాతం ఓటింగ్ నమోదైంది. దక్షిణ దినాజ్‌పుర్‌లో అత్యధికంగా 93.12 శాతం రికార్డ్ అయింది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఓ ప్రకటన చేసింది. మొత్తంగా ఓటింగ్ ప్రశాంతంగా సాగినట్లు వెల్లడించింది. పింగ్లా నియోజకవర్గంలోని ఓ పోలింగ్ కేంద్రం మొత్తం సిబ్బందిని ఈసీ సస్పెండ్ చేసింది. హింసాత్మక ఘటనలు, ఓటర్లను బెదిరించారంటూ అందిన ఫిర్యాదులపై నివేదిక పంపాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.

బంగాల్‌లో తొలివిడత పోలింగ్ జోరుగా సాగింది. మొత్తం 294స్థానాలు ఉండగా 152నియోజకవర్గాల్లో ఓటింగ్ జరిగింది. ఎండలు భగభగా మండుతున్నా ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల ముందు బారులు తీరారు. పలువురు ప్రముఖులు ఆరంభంలోనే ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎవీజ ఎంపీ శత్రుఘ్నసిన్హా ఆసన్‌సోల్‌లో ఓటేశారు. టీఎంసీ సీనియర్ నేత అనుబ్రత మొండల్ బీర్భూమ్‌లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. నందిగ్రామ్ నియోజకవర్గంలో బీజేపీ నేత సువేందు అధికారి ఓటు వేశారు. నందనాయక్బార్ పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

**స్థానికులు, భద్రతా సిబ్బంది మధ్య ఘర్షణ :** బీర్భూమ్ జిల్లాలోని ఖరీసోల్ ప్రాంతంలో స్థానికులు, భద్రతా సిబ్బంది మధ్య ఘర్షణ జరిగింది. పోలింగ్ ముగియటానికి గంటముందు ఈవీఎంలు పనిచేయడం లేదన్న ఆరోపణలు ఉద్రిక్తతకు దారితీసినట్లు అధికారులు తెలిపారు. దుబ్రాజ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఓ పోలింగ్ బూత్‌లో టీఎంసీకి వేసిన ఓట్లు బీజేపీకి పడుతున్నాయని స్థానికులు ఆరోపించారు. దీంతో దాదాపు 30నిమిషాలపాటు పోలింగ్ నిలిచిపోయింది. అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు కేంద్ర బలగాలు ప్రయత్నించగా స్థానికులు రాళ్లు రువ్వారు. పలువురు కేంద్ర భద్రతా సిబ్బంది గాయపడగా, ఒక పోలీసు వాహనం కూడా



ధ్వంసమైంది.

బంగాల్ తొలివిడత సందర్భంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. దక్షిణ దినాజ్‌పుర్ జిల్లా కుమార్‌గంజ్ నియోజకవర్గంలో తనపై దాడి జరిగినట్లు బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి తెలిపారు. పోలీసులు ఉండగానే తనతోపాటు తన వాహనంపై దాడి జరిగినట్లు చెప్పారు. ఆయన ఆరోపణలను టీఎంసీ తిప్పికొట్టింది. అసన్‌సోల్ దక్షిణ్ నియోజకవర్గంలో తన వాహనంపై టీఎంసీ శ్రేణులు దాడిచేసినట్లు బీజేపీ అభ్యర్థి అగ్నిమిత్ర పాల్ ఫిర్యాదు చేశారు. కారు వెనుక అద్దం ధ్వంసమైందని చెప్పారు. ఓటర్లను భయభ్రాంతులను చేయటానికే అధికార పార్టీ దాడులు చేస్తోందని అగ్నిమిత్ర ఆరోపించారు. ముర్రారైలో కాంగ్రెస్, టీఎంసీ వర్గాల మధ్య ఘర్షణలో ఇద్దరు గాయపడ్డారు. బీర్భూమ్‌లోని లబ్పూర్‌లో బీజేపీ ఏజెంట్‌పై దాడి జరిగింది. ఆయన తలకు గాయమైంది. మాల్దాలోని చంచల్‌లో కూడా బీజేపీ ఏజెంట్‌ను కొట్టినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ముర్షిదాబాద్‌లో టీఎంసీ శ్రేణులు, హుమాయున్ కబీర్ పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. నవోద నియోజకవర్గంలోని ఓ పోలింగ్ బూత్ వద్దకు వెళ్తుతున్న హుమాయున్ కబీర్‌ను టీఎంసీ కార్యకర్తలు అడ్డుకున్నారు. బీజేపీ ఏజెంట్ "గో బ్యాక్"అంటూ నినాదాలు చేశారు. పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారటంతో కేంద్ర బలగాలు లాఠీఛార్జ్ చేసి ఇరువర్గాలను చెదరగొట్టాయి.

**తొలివిడత పోలింగ్‌లో 500 ఫిర్యాదులు :** పశ్చిమ మేదినీపుర్ జిల్లా పింగ్లా అసెంబ్లీ నియోజకవర్గంలోని ఓ పోలింగ్ బూత్‌లోని మొత్తం సిబ్బందిని ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. ఓటింగ్ సమయంలో పోలింగ్ బూత్‌లో ఎవరు లేకుండా వెళ్లిపోయినందుకు చర్యలు తీసుకున్నట్లు అధికారి తెలిపారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించిన ఎన్నికల కమిషన్, పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశించింది. బంగాల్ తొలివిడత పోలింగ్ సందర్భంగా 500 ఫిర్యాదు అందినట్లు అధికారులు చెప్పారు. విజిల్ యాప్ ద్వారా మరో 375 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. హింసాత్మక ఘటనలు, ఓటర్లను బెదిరించారంటూ అందిన ఫిర్యాదులపై నివేదిక పంపాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది

# పారిశ్రామిక అభివృద్ధిపై అధ్యయనం

(మొదటి పేజీ తరువాయి)

సింగపూర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలతో ముఖాముఖి చర్చలు జరిపి, ఏపీ-సింగపూర్ మధ్య వ్యాపార అవకాశాల విస్తరణపై చర్చించారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని, కొత్త పారిశ్రామిక విధానాలు, ప్రోత్సాహకాలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చర్యలను సింగపూర్ కంపెనీలకు మంత్రులు వివరించారు.

ఇక బుధవారం సింగపూర్ హోం మంత్రి షణ్ముగంతో మంత్రుల బృందం భేటీ అయింది. 'నేషన్ ఫస్ట్ గవర్నెన్స్', రాజకీయ జవాబుదారీతనం, సమర్థవంతమైన నాయకత్వం, ప్రభుత్వ యంత్రాంగ సమన్వయం వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం సింగపూర్ సిటీ గ్యాలరీని సందర్శించి గత 50 ఏళ్లలో సింగపూర్ సాధించిన అభివృద్ధి, భవిష్యత్ పట్టణ ప్రణాళికలను పరిశీలించారు. సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ ఫ్యూచర్స్, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ సిటీస్ సంస్థలను సందర్శించి దీర్ఘకాలిక పట్టణ ప్రణాళిక, భూవినియోగ పాలన, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై అవగాహన పొందారు.

# వైభవంగా బ్రహ్మంగారి ఆరాధన గురు పూజ మహోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 333 వ ఆరాధన మహోత్సవాలు గురువారం ఉదయం సుప్రభాతము నామ సంకీర్తనము సాయంత్రం శేష వాహనోత్సవం పై స్వామివారి ఊరేగింపుతో ఘనంగా ప్రారంభమయ్యాయి ఉత్సవాలు ఈనెల 23 నుండి 28వ తేదీ వరకు జరుగుతాయని అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశామని మేనేజర్ ఈశ్వర చారి తెలిపారు. ఈ కార్యక్రమాలు అంతయు నూతన మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మఠం మాడవీధుల్లో చలో పందిళ్లు భక్తులకు దర్శనార్థం క్యూ కాంప్లెక్స్ నిర్మాణం క్యూలైన్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మజ్జిగ త్రాగునీరు సరఫరా నిర్వహించామని తెలిపారు ఈనెల 26 తారీకు స్వామి వారు సమాధి నిష్ఠ వహించిన రోజు అత్యంత ముఖ్యమైన రోజు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ప్రత్యేక ఏర్పాటు చేశామని తెలిపారు 27వ తేదీ స్వామివారి బ్రహ్మరథోత్సవం 28వ తేదీ మహా ప్రసాద నైవేద్యంతో ముగుస్తాయని తెలిపారు.




# లెనిన్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపనకు పోరాటం అవసరం

**-సిపిఐ (ఎంఎల్) 57వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యదర్శి పిలుపు**



**రామ్ మందిర్ ఏరియా ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) :** గోదావరిఖని: మార్క్సిస్టు మహోపాధ్యాయుడు వ్లాదిమిర్ లెనిన్ జయంతి,సిపిఐ (ఎంఎల్) 57వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే రాజన్న జెండాను ఆవిష్కరించి, అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించారు.అనంతరం నిర్వహించిన సభలో కే రాజన్న మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మార్క్సిజంపై దాడులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో పాలకవర్గ పార్టీలు, ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం మరియు ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు విప్లవకారులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. దేశంలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉందని, ఒక మనిషి మరొక మనిషిని దోపిడీ చేయని సమాజ నిర్మాణం కోసం న్యూ డెమోక్రసీ పోరాడుతుందని తెలిపారు. లెనిన్ జన్మదినాన్ని పార్టీ ఆవిర్భావ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గం నిరంతరం దోపిడీకి గురవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాని మోదీ ప్రస్తావించిన "సబ్కా వికాస్" నినాదం మాటలకే పరిమితమైందని, దేశంలో ఆకలి, పర్యావరణం, పత్రికా స్వేచ్ఛ వంటి సూచికల్లో భారతదేశం వెనుకబడిన స్థానాల్లో ఉందని తెలిపారు. అలాగే దేశ సంపదలో రైతులు, కార్మికుల వాటా తక్కువగా ఉందని, ఆక్స్ఫామ్ నివేదికలు వెల్లడించాయని చెప్పారు.మోదీ ప్రభుత్వం లౌకిక విలువలను పక్కనబెట్టి ఫాసిస్టు విధానాలతో ముందుకు సాగుతోందని ఆరోపిస్తూ, కార్మికులు, రైతులు ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని, సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ అధ్యక్షత వహించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, కొల్లూరి మల్లేశం, ఎం దుర్గయ్య, మేరుగు చంద్రయ్య, జీ మల్లేశం, బతుకుల రాజన్న, ఎం కొమరయ్య, ఏ తిరుపతి, కే ఎల్లయ్య, ఎస్ తిరుపతి, ఎస్ ప్రసాద్, ఎడ్ల రవికుమార్, పొగుల శేఖర్, వి మల్లేశం, గుండు రాజయ్య, బి ఆనంద్, పోచయ్య, ప్రభాకర్, ఐ సాంబయ్య, జే భానేష్, ఈ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో టీఆర్ఎస్ (డి) పార్టీ విస్తృత స్థాయి సమావేశం 25న

**-పెద్ద ఎత్తున తరలిరావాలని కార్యకర్తలకు పిలుపు**




**రామ్‌మందిర్ ఏరియా(జర్నలిస్ట్ ఫైల్) :** ఈనెల 25వ తేదీ శనివారం హైదరాబాద్‌లో టీఆర్ఎస్ (డి) పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లోని సూరవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నరాల సత్యనారాయణ నాయకత్వంలో ఈ సమావేశం జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా పార్టీ 'సూపర్ సిక్స్' మేనిఫెస్టోను కూడా ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ, తమ మేనిఫెస్టో భవిష్యత్తు తరాలకు భరోసా కల్పించే విధంగా రూపొందించబడిందన్నారు. రైతుల రక్షణ, యువతకు ఉపాధి, మహిళా సంక్షేమం, ఆరోగ్య రక్షణ, ఉచిత విద్య, జయశంకర్ క్యాంటీన్స్ వంటి అంశాలు మేనిఫెస్టోలో ప్రధానంగా ఉంటాయని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీల పాలనపై విమర్శలు గుప్పించిన ఆయన, రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ (డి) పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మారముల్ల మల్లన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి నర్సింగ్, తోడేటి స్వరూప, కండే కుమారస్వామి, శనిగారపు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ రామగుండం

**-59వ డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన - సమస్యల పరిష్కారానికి ఆదేశాలు**



**రామ్‌మందిర్ ఏరియా (జర్నలిస్ట్ ఫైల్) :** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ 99 రోజుల ప్రజా పాలన– పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా 59వ డివిజన్‌లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం:ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**రామ్‌మందిర్ ఏరియా (జర్నలిస్ట్ ఫైల్) :** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం గుంటూరు పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, ఎవరూ నష్టపోకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేపడుతున్నామని తెలిపారు. రైస్ మిల్లులను అప్రమత్తం చేస్తున్నామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ధాన్యం కొనుగోలులో "కటింగ్" పేరుతో రైతులు నష్టపోయారని, 15 నుంచి 20 కిలోల వరకు తగ్గింపులు జరిగిన సందర్భాలు ఉన్నాయని విమర్శించారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేకుండా ఒక్క గింజ కూడా కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతోందని పేర్కొన్నారు.వడగళ్ల వానల కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా గన్ని సంచులు, కవర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



**రాయికల్ (జర్నలిస్ట్ ఫైల్) :** జైశ్రీరామ్ నినాదాల మధ్య రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో హిందూ సమ్మేళనం కరపత్రాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీను రాజగంగు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షులు అల్లకొండ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు భోగ మల్లయ్య, చింతలపల్లి గంగారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ తునికి రంజిత్, గుగ్గిల రాము,డాక్టర్ గంగాధర్, బత్తిని రాజేశం, గనవేని అశోక్, పుల్ల కిషన్, అంతడుపుల గంగారం, తునికి నరేష్, మాద రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి - శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యం



**జగిత్యాల, ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల పట్టణం 39వ వార్డులో పోషణ పఖ్వాడా కార్యక్రమంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడీ నుంచి ప్రాథమిక పాఠశాలలకు వెళ్లే చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి అభినందనలు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన చైర్‌పర్సన్, గర్భిణీలు మరియు చిన్నారులకు పుష్టికాహారం సమయానికి అందించాలని సూచించారు. తల్లి–శిశు ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలకమని, గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం, వైద్య పరీక్షలు చేయించుకోవడం, టీకాలు వేయించుకోవడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిఓపి మమత, సూపర్‌వైజర్ నిర్మలా, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సారంపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**



**తంగళ్లపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, నాయకులు రైతులు వరి ధన్యాన్ని కొనుగోలు సెంటర్లోనే అమ్మాలని... దళారులను నమ్మి మోసపోవద్దని పలువురు నాయకుల వెల్లడి రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ స్వరూప, వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ, సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య – నర్సయ్య, ఉప సర్పంచ్ సిరిసిల్ల వంశీ, వార్డు సభ్యులు ఎండి .షెంషూర్, దాసరి లలిత ,ఏఎంసీ డైరెక్టర్ గుగ్గిళ్ళ రాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేల రాజు, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ ,గడ్డమీది శ్రీనివాస్ ,సుంచుల కుమారస్వామి, కిషన్ ,ఆనందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి మండల నాయకులు



**వేములవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఉమ్మడి మేడిపల్లి మండల అధ్యక్షులు సురేష్ మరియు శివకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు Mallikarjun Kharge దిష్టిబొమ్మను దహనం చేశారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు Mallikarjun Kharge ప్రధాని చీుథీవఅతీుు వీశీఎఱపై తీవ్ర స్థాయిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ, చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీని ఉద్దేశించి "రాజకీయ ఉగ్రవాది" అని వ్యాఖ్యానించారని పేర్కొన్నారు. ప్రధానిని ఉగ్రవాదితో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఉమ్మడి మేడిపల్లి మండల భారతీయ జనతా పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేసి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా కార్యకర్తలు మల్లికార్జున్ ఖర్గే డౌన్ డౌన్... కాంగ్రెస్ డౌన్ డౌన్... అంటూ నినాదాలు చేశారు.నాయకులు మాట్లాడుతూ, ఖర్గే వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని, దేశ ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని అన్నారు. వెంటనే Mallikarjun Kharge తన వ్యాఖ్యలపై దేశ ప్రజలకు మరియు ప్రధాని Narendra Modiకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## జగిత్యాల పట్టణ మున్సిపల్ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా గట్టిపెల్లి మానస నియామకం



**జగిత్యాల, ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల పట్టణ మున్సిపల్ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా 45 వార్డు కౌన్సిలర్ గట్టిపెల్లి మానస – జ్ఞానేశ్వర్ ను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ మా పై నమ్మకంతో బాధ్యతయుతమైన పదవి అప్పగించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మరియు నియోజకవర్గ నాయకులు భోగ శ్రావణి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆముదరాజులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బైక్‌లకు బదులు సైకిళ్లే ముద్దు.. ధరిత్రీ దినోత్సవ ర్యాలీ



**రాయికల్ (జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్‌లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ వీధుల గుండా ర్యాలీ చేపట్టి "బైక్‌లు వద్దు.. సైకిల్ ముద్దు" అంటూ నినాదాలు చేశారు. ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యు.వి. రమణి, సీనియర్ ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, కమారుద్దీన్, వేణుగోపాల్, రాజగోపాల్, సురేష్, పుష్పలత, భవాని, శైలజ, వంశీధర్ రావు, ఓఎస్ సాయబు తదితరులు పాల్గొన్నారు.

## భూమి పరిరక్షణే భవిష్యత్‌కు భరోసా



**రాయికల్ (జర్నలిస్ట్ ఫైల్) :** రాయికల్ మండలం అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, భూతాపం తగ్గింపు, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రధానోపాధ్యాయులు కిరణ్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం భూమి మనుగడకు ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని సూచించారు.జీవశాస్త్ర ఉపాధ్యాయులు బొమ్మకంటి రవికుమార్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే భవిష్యత్ తరాలుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటాయని తెలిపారు.ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించాలని సూచించారు."మన భూమి – మన భవిష్యత్తు" నినాదంతో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం





**పెద్దపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించిన ఎన్నికల సభ సందర్భంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పై చేసిన అనుచిత మరియు అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,పెద్దపల్లి నియోజకవర్గంలో కామన్ చౌరస్తా వద్ద ఖర్గే దిష్టిబొమ్మను బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ ఉగ్రవాదులను ప్రోత్సహించిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ, దేశ ప్రధానిని ఉగ్రవాది అని అభివర్ణించడం వారి నీచమైన రాజకీయ సంస్కృతికి స్పష్టమైన ప్రతీకమని పేర్కొన్నారు. అదేవిధంగా, సమానత్వం మరియు ప్రజాస్వామ్య విలువల గురించి మాటలకే పరిమితమవుతున్న కాంగ్రెస్ పార్టీ, దాదాపు 60 సంవత్సరాల పాటు దేశాన్ని పాలించినప్పటికీ,ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలకు దిగజారడం వారి రాజకీయ వైఫల్యానికి పరాకాష్టగా నిలుస్తుందని అతను తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, పోల్సాని సంపత్ రావు,కావేటి రాజగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, మండల ఉపాధ్యక్షులు మేడగొని శివయ్య, కోశాధికారి గాదాసి సతీష్, ముంజ రాజేందర్, శివ,యువమోర్చ మండఅధ్యక్షుడు రేండ్లవేణు,పోగుల రాజు కుక్కఅంజి,సిందేశివ, సాయి,లతో పాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కాన్నూర్‌లో ధరిత్రీ దినోత్సవం

**-భూ కాలుష్య నివారణతోనే మనుగడ- గోగు సురేష్**





**జైపూర్ (జర్నలిస్ట్ ఫైల్) :** భూమి పై పెరిగి పోతున్న కాలుష్యాన్ని నివారిస్తేనే భవిష్యత్ లో మానవాళితో పాటు అన్ని జీవ రాశులు మనుగడ సాధించ గలుగుతాయని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ) మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని కాన్నూర్ నీలగిరి ప్లాంటేషన్ లో ధరిత్రీ దినోత్సవం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ ఆధ్వర్యంలో అటవీ సిబ్బంది ప్లాంటేషన్ లో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించారు. మానవాళితో పాటు అన్ని జీవ రాశుల మనుగడ భూమి పై ఆధారపడిందని, అలాంటి భూమి కాలుష్యానికి గురి కాకుండా ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కు పాటు పడాలన్నారు. చెట్లు విరివిగా నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణానికి హాని కలిగించే అన్ని రకాల వాహనాలు, వస్తువుల వినియోగాన్ని తగ్గించడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో టీజీ ఎఫ్ డీసీ సిబ్బంది రాజేష్, శంకర్, సాయికిరణ్, సంజీవ్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల లోనే నాణ్యమైన విద్య

**మండల విద్యాధికారి ఎస్ శంకర్**



సదాశివపేట ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) : ప్రభుత్వ పాఠశాల బలోపేతానికై ముందస్తుబడిబాటలో భాగంగా సదాశివపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు పాఠశాల సిబ్బంది ఈరోజు ఎంపీపీ ఎస్ మాల పహాడ్ మరియు ఎంపీ పిఎస్ ఏటిగడ్డ సంఘం మరియు యుపిఎస్ ఏటిగడ్డ సంఘం పాఠశాలను సందర్శించడం జరిగింది. ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు మరియు ఏడవ తరగతి పూర్తయిన విద్యార్థులకు జడ్.పి.హెచ్.ఎస్ ఆత్మకూర్ పాఠశాలలో ఉన్న నాణ్యమైన బోధన , వసతుల గురించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు గురించి, విద్యార్థుల తల్లిదండ్రులకు. విద్యా అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల వసతుల గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించడం. ప్రభుత్వ సహాయంతో అన్ని సౌకర్యాలను పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను, విలువలతో కూడిన విద్యను ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని తెలియజేశారు. అందుకొరకే జెడ్ పి హెచ్ ఎస్ ఆత్మకూరు పాఠశాలలో మీ విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు మండల విద్యాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం, మాలపహాడ్ మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, ఉప, సర్పంచ్ మొగులయ్య, వార్డ్ సభ్యులు ఖలీల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గౌతమి, మహేష్ మరియు సుమలమ్మ, సంతోష్ , గోపాల్ ఉపాధ్యాయులు మరియు ఆయా పాఠశాలల సిబ్బంది సర్పంచులు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలి

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై ధ్వజమెత్తిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**




ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లాలో మొక్కజొన్న కేంద్రాలపై ప్రతిపక్షాల ఆరోపణలు వారి ఉనికిని కాపాడుకొనేందుకే జిల్లా లోని బ్లాక్, మండల,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవసభ్యులకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు, మండల ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు దిశానిర్దేశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గతంలో పాలన గావించిన బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి, ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని అటువంటి ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టి అభివృద్ధి,సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్న ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు అని జిల్లా లో మచ్చలేని నాయకునిగా, క్రమశిక్షణకు మారుపేరు గాంచిన వ్యక్తిగా భట్టి విక్రమార్క అని ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతర కృషీవలుడని గత నాలుగు పర్యాయాలుగా నియోజక వర్గ ప్రజలు వారికి పట్టం కట్టారని అదే నిదర్శనం అని అన్నారు. జిల్లా లోని ముగ్గురు మంత్రులు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ,సంక్షమ పథకాలను ప్రవేశ పెడుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరణ చూరగొంటున్నారని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుగా ఉన్నాయని ఎద్దేవ చేశారు. కబ్జాలకు, అక్రమ కేసులు బనాయించటానికి, అవినీతికి మారు పేరు మాజీ మంత్రి అజయ్ కుమార్ అని అన్నారు. అత్యంత అనుభవం కల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యక్తిగత రాజకీయాలకు తావివ్వకుండా అహర్నిశలు జిల్లా అభివృద్ధికి, వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రం లో రైతులను రాజులు చేసే దిశగా రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలేకాక అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో,స్థానిక సంస్థల ఎన్నికలలో,మున్సిపల్ ఎన్నికల్లో విజ్ఞత గల ఖమ్మం ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని,రాబోవు ఎంపిటిసి,జెడ్పీటీసీ ఎన్నికలలో తగిన గుణపాఠం చెడానికి తయారుగా ఉన్నారని,అటువంటి మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉంటుందని అన్నారు. జిల్లాలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన పంట కొనుగోలు చేసేందుకు కొన్ని కేంద్రాలు ఏర్పాటు చేశారని,దిగుబడి అధికంగా ఉన్న కారణంగా మార్కెట్ చైర్మన్ ల, ఆత్మకమిటీ చైర్మన్ ల ద్వారా సమాచారం తెప్పించుకొని జిల్లాలో అవసరం ఉన్నచోట కేంద్రాలను తెరవటానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ప్రతిపక్షాలు వారి మనుగడ కోసం అమాయక రైతులను ఉసికొల్పుతున్నారని,అటువంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తుందని తెలిపారు.జిల్లా లోని బ్లాక్,మండల,పట్టణ అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యసభ్యులకు పత్రికా ముఖంగా తెలిజేయునది రాబోవు జెడ్పిటిసి, ఎంపిటిసి,ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని,శాసనసభ్యుల సలహా సూచనలతో మండలాలలో ,గ్రామాలలో ముఖ్య నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని తద్వారా అభ్యర్థుల ఎంపిక జరపాలని, అన్ని వర్గాలను కలుపుకు పోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు.

## మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.కొండాపూర్ మండలం తేర్పోల్, ఎదురుగుడెం గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేసిన నిర్మలా జగ్గారెడ్డి**



కొండాపూర్ ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని టీజీ ఐఐసీ చైర్పర్సన్ నిర్మలరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిదిలోని తేర్పోల్, ఎదురుగూడెం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ రూ 10 లక్షల తో నిర్మంచే మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల కోసం ప్రత్యేకంగా సఃఓఏమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి మహఇళను కోటీశ్వరురాలిని చేసేందుకు డ్వాక్రా సంఘాల ద్వారా పావల వడ్డీకే రుణాలను అందించడం జరిగిందన్నారు. రాష్ట్రవలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఇవే కాకుండా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు, మహిళల పేరుపైన నూతన రేషన్ కార్డులు, ప్రస్తుతం ఇళ్ళు లేని వారికి మహిళల పేరుమీదనే ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు ప్రభుత్వం విడతల వారీగా రూ 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గత పాలకుల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదన్నారు. గత 10 సంవత్సరాల గ్రామంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సర్పంచ్ సతీష్, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం గౌడ్. నర్సింలు, ప్రభుదాసు, అశోక్, గోపాల్ తో పాటు పంచాయతీ సభ్యులు, ఐకెపి వీఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి వేళ రామ సహాయం

**- 44 గ్రామాల్లో తాగునీటి కష్టాలకు ఎంపీ రఘురాం రెడ్డి చెక్ - రూ.35 లక్షల నిధులతో ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు**

**- వారం రోజుల్లోనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు**

ఖమ్మం, ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) : వేసవిలో భానుడు భగభగలాడుతుండటంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.35 లక్షలు మంజూరు చేస్తూ తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారు.

**- దప్పిక తీర్చే 'ఎంపీ లాడ్స్'**



జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా, పాలేరు నియోజకవర్గాలోని 44 గ్రామాల్లో రూ.35,20,000 నిధులతో కొత్తగా చేతిపంపులను ఏర్పాటు చేయించనున్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నీటి సమస్య పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయగా ఇప్పటికే కొన్ని ప్రారంభమయ్యాయి. దీనివల్ల వృద్ధులు, మహిళలకు దూర ప్రాంతాల నుంచి నీళ్లు తెచ్చుకునే కష్టాలు తప్పనున్నాయి.

**- వారం రోజుల్లోనే పనులు పూర్తి కావాలి**

నిధుల అనుమతులు మంజూరైన నేపథ్యంలో పనులను పట్టాలెక్కించాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. తాగునీటి సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే నిధులు కేటాయించినందుకు స్థానిక సర్పంచ్ లు, ప్రజలు ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణవార్త మాకు తీవ్ర విషాదం:ఎర్ర హరినాథ్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణవార్త మాకు తీవ్ర విషాదని నింపిందని ఎర్ర హరినాథ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయనతో కలిసి దిగిన ఫోటో మా జీవితంలో చిరస్మరణీయమైన మధుర జ్ఞాపకం.ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.ఆయన స్మృతులు ఎల్లప్పుడూ మన హృదయాలలో నిలిచిపోతాయని గుర్తు చేసుకున్నారు.

## స్వర్గీయ పట్లొల్ల ఇంద్రారెడ్డి వర్ధంతికి కౌకుంట్ల ఆయన సమాధి వద్ద నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



రాజేంద్రనగర్, ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) : స్వర్గీయ పట్లొల్ల ఇంద్రారెడ్డి వర్ధంతికి కౌకుంట్ల ఆయన సమాధి వద్ద నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు వెళ్ళే ముందు భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు నెక్నంపూర్ పాఠశాల వద్ద అతని ఆత్మ శాంతికై ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్ ను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తామని,ప్రభుత్వ ఉద్యోగు లతో సమానంగా జీతాలు ఇస్తామని,కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని,రిటైర్మెంట్ ప్రయోజనాలను తక్షణం అందిస్తామని,ప్రైవేటీకరణకు పాల్పడ బోమని,డ్రైవర్లు,కండక్టర్ల నియామకాలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగినది.కానీ రెండున్నర సంవత్సరాలు గడిచినను,ఇట్టి హామీలలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు.అంతేకాక,మార్చి 13న సమ్మె చేస్తామని నోటీసు ఇచ్చినప్పటికీ నిన్నటి వరకు లేబర్ కమిషనర్ గానీ,ప్రభుత్వం గానీ చర్చలు ప్రారంభించేందుకు ముందుకు రాక పోవడం ప్రభుత్వం రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నది.ఇప్పుడు కమిటీ ఏర్పాటు చేసి సమస్యలను పరిశీలిస్తామని చెప్పడం కేవలం కాల యాపన చర్య మాత్రమే. ప్రజా ప్రణాళికలు లేవు, ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి లేదు.గండిపేట ప్రాంతంలోని రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్ ఉద్యోగు లందరికీ మణికొండ టీ.ఆర్.ఎస్ పార్టీ తన పూర్తి మద్దతును తెలియజేస్తూ,వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది.తదనంతరం కౌకుంట్ల గ్రామానికి వెళ్లి స్వర్గీయ పట్లొల్ల ఇంద్రారెడ్డి సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాద్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,యాలాల కిరణ్, భాను చందర్,జైరామ్,షేక్ ఆరిఫ్ మొహమ్మద్,సుమనలిని,బాబు రావు,శ్రీనివాస్,శివ,తిరుపతి,నూకల మంజు,శ్యామలేట్ రేఖ,శ్రీను తది తరులు పాల్గొనడం జరిగినది.

## గ్రామ మహిళల కోసం ప్రత్యేక భవనం పులిమామిడిలో అభివృద్ధి పనులకు వేగం



(జర్నలిస్ట్ ఫైల్) మహేశ్వరం ఏప్రిల్ 23 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని.పులిమామిడి గ్రామంలో మహిళా అభివృద్ధికి మరో ముఖ్యమైన ముందడుగు పడింది.గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళా సమాఖ్య భవనానికి సంబంధించి స్లాబ్ వేయింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామంలో మహిళల సాధికారతకు దోహదపడే కీలక కార్యక్రమంగా నిలిచింది.ఈ సందర్భంగా వార్డు మెంబర్ జల ప్రవీణ్ మాట్లాడుతూ,మహిళల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.గ్రామ సర్పంచ్ చొరవతో ఈ భవన నిర్మాణం జరుగుతుండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.భవనం పూర్తయిన తర్వాత గ్రామ మహిళలకు సమావేశాలు,శిక్షణలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్, ఉప సర్పంచ్ పాపగల్ల రాములు,వార్డు సభ్యులు అలువల అనురాధ అశోక్,అనేగౌని రవి,గంగవరం మల్లేష్,బట్టు శ్రీవాణి మల్లేష్,యువనాయకుడు రెవెల్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.మహిళా సమాఖ్య భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామంలోని మహిళలకు మరింత సౌకర్యాలు,అభివృద్ధి అవకాశాలు లభిస్తాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గంగారం మైలార్ బై తండాలో.. భూమి పూజ కార్యక్రమంలో సర్పంచ్ దేవేందర్ నాయక్



(జర్నలిస్ట్ ఫైల్) మహేశ్వరం ఏప్రిల్ 23 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని.. గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని మైలార్ బై తండా ఇంద్రమ్మ ఇల్లు కు ముగ్గు పోయడం జరిగింది గ్రామ ప్రజలకు మంచి పథకాలకు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తాం అలాగే ఆదర్శ గ్రామంగా గ్రామపంచాయతీ ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు కట్టుకోమని 99 రోజుల ప్రజా ప్రణాళిక భాగంగా ఇంకా కొన్ని ఇల్లు ముగ్గు పోయడానికి రెడీ అవుతున్నాయి సుమారుగా 45 ఇండ్లు కంప్లీట్ అయినాయి అతి త్వరలో 6 ఇండ్లుప్రారంభంసానికి గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఉపసర్పంచ్ మహేందర్ వార్డ్ మెంబర్స్ ఎం రవి ఎం మోహన్ ఎం శ్రీనివాస్ ఎం ధర్మ ఎం శంకర్ ఏం శ్రీనివాస్ ఏం రవి ఎం విజయ్ ఏం నీలా గ్రామ సెక్రెటరీ నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాల నిర్మూలనకు చట్టాలపై అవగాహన అవసరం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య**



సంగారెడ్డి, ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) : సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహ చట్టంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ, పిల్లల హక్కులు, భద్రత కోసం ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.పాక్సో చట్టం (రూజుూరాూూష్) ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠిన శిక్షలు అమలు అవుతున్నాయని వివరించారు. అలాగే డొమెస్టిక్ వైలెన్స్ చట్టం ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని తెలిపారు.సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్లైన్ మోసాల పట్ల మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అన్యాయం జరిగినా భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వృద్ధుల సంరక్షణ బాధ్యత కుటుంబ సభ్యులదేనని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. గ్రామస్థులందరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు.ఏదైనా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హత్నూర పోలీస్ సబ్ఇన్స్పెక్టర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి



సంగారెడ్డి ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) : ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలనీ, ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈరోజు సంగారెడ్డిలో ఆర్టీసీ డిపో వద్ద వారి సమ్మెకు సీపీఎం ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ జయరాజు మాట్లాడారు.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ రోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న సమ్మెకు సీపీఐ (ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ మద్దతు ప్రకటిస్తున్నదన్నారు. ఉద్యోగాల భర్తీ, కార్మికుల బకాయిల చెల్లింపు, కార్మిక సంఘం ఎన్నికలు, ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్ తదితర 32 డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వేసిన ఐఏఎస్ అధికారుల కమిటీ 4 వారాల గడువు కోరడం సమ్మెను నీరుగార్చడమేనన్నారు. ప్రభుత్వం తక్షణమే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, ఆర్టీసీ కార్మికులకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, కార్మికులను ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్రంలో పూర్తి స్థాయిలో ఒకే ఒక్క పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణనన్నారు. అలాంటి పథకంలో పని చేస్తున్న వీరి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. సంస్థను ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించాలన్నారు. ఏళ్ల తరబడి కనీస వేతనాలు, సౌకర్యాలు లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్న అవుట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల వివరించిన వైఖరి వల్లనే అధికారం కోల్పోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి కూడా అలాంటి గతి పట్టకుండా సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణికుల మరియు ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు రమేష్ గౌడ్, సతీష్, రాజేష్, లక్ష్మణ్, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ జూన్ 2వ తేదీలోపు రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ఇబ్రహీంపట్నం మండల తహసీల్దార్ సునీత**



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 23 (జర్నలిస్ట్ ఫైల్) : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయములో గ్రామ పాలన అధికారులకు, పంచాయతీ సెక్రటరీలకు,మీసేవ కేంద్రాలకు సమావేశం ఏర్పాటు చేసి " ఫార్మర్ రిజిస్ట్రేషన్" గురించి అవగాహన కల్పించడం జరిగింది. రైతులందరూ జూన్ 2వ తేదీ లోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా గ్రామ రైతులకు తెలియ చేయాలని సూచించడమైనది. ఫార్మర్ రిజిస్ట్రేషన్ మీసేవ లో సైతం అందుబాటు లో ఉన్నందున, ఇట్టి అవకాశాన్ని రైతులందరూ వినియో గించుకునే విధ0గా గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని తహసిల్దార్ సునీత సూచించారు. రైతులందరూ జూన్ 2వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకొని కేంద్ర రాష్ట్ర పథకాల లబ్ధికి అర్హులు కావాలని, సమీప మీసేవ వద్ద ఆధార్, ఓటిపి వచ్చే ఫోన్,భూమి పాస్ బుక్ వివరాలు తీసుకొని రావాలని వ్యవసాయ అధికారి కోరారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ సునీత,డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ వ్యవసాయ అధికారి విద్యాధరి, ఎ ఇ ఒ శ్రావణ్, సృజన, గ్రామ పాలన అధికారులు, పంచాయతీ సెక్రటరీ లు, మీసేవ సిబ్బంది పాల్గొన్నారు.

## పాస్ పుస్తకాల జారీకి చర్యలు



- ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):**రీసర్వే పూర్తయిన రెండు గ్రామాల్లో పట్టాదార్ పాసుపుస్తకాల జారీకి సంబంధించి ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి సి.సి.ఎల్.ఏ గురువారం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేసి, ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, సర్వే శాఖ ఉప సంచాలకులు తోయజాక్షజ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధన మహోత్సవాల్లో తీసుకోవాల్సిన సమస్యలపై స్పందించిన అధికారులు



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయుటకు మనమందరం కృషి చేయాలని బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి తెలియజేశారు. గురువారం బి.మఠంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి అధికారులు,స్థానికంగా ఉన్న అన్నసత్రాల మేనేజర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి వచ్చే ఆరాధనకు వచ్చు భక్తులకు వివిధ అన్నదాన సత్రాల మేనేజర్లకు తగు సూచనలు చేయడం జరిగింది. అన్నదాన సత్రాలలో ఒకవేళ నీటి సమస్య వచ్చినట్లయితే వెంటనే స్థానిక నీళ్ల ట్యాంకు యజమానులకు ఫోన్ చేసి పిలిపించుకోవాలని ఆయన కోరారు. ఆరాధనా మహోత్సవాలలో వచ్చు భక్తులకు సహృదయంతో మజ్జిగ,నీళ్లు,కూల్ డ్రింక్స్ తదితర పానీయాలు అందించు వాళ్ళు ముందుగా తెలియజేసినట్లయితే వారికి ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. అలాగే అన్నదానశీ, మజ్జిగ,నీళ్లు తదితర కార్యక్రమాలు నిర్వహించిన దాతలకు 26వ తేదీ మధ్యాహ్నం సన్మాన కార్యక్రమం ఎంపీపీ వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్తీక్ మాట్లాడుతూ ఆరాధన మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం మనపై ఉందన్నారు. స్నాన ఘట్టాలకు గాను తెలుగు గంగ ప్రాజెక్టు కింద ఉన్న చేపల చెరువులోని ట్యాంకులలో నీళ్లు నింపి భక్తులు స్నానాలు చేయుటకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అనంతరం స్థానిక ఎస్సై శివప్రసాద్ మాట్లాడుతూ 300 మంది సిబ్బందితో ఆరాధన మహోత్సవాలను పకడ్బందీగా నిర్వహించుటకు కృషి చేస్తామన్నారు. అలాగే ఆరాధనా మహోత్సవాలకు వచ్చు వృద్ధులకు ఆర్టీసీ బస్ సెంటర్ పాయింట్ ల నుంచి అనగా బద్వేల్ రూట్ లోని 9 గుడుల వద్ద,అలాగే వనిపెంట రోడ్డు నుంచి వచ్చు పట్రా నాయుళ్ల అన్నదాన సత్రం ప్రక్కన ఉన్న సెంటర్ పాయింట్ నుంచి,అలాగే గిద్దలూరు వైపు నుంచి వచ్చు యాత్రికుల కోసం ఏర్పాటుచేసిన పోలీస్ స్టేషన్ సమీపంలోని సెంటర్ పాయింట్ నుంచి నడవలేని వృద్ధులకు ఒక్కొక్కపాయింట్ నుంచి రెండు ఆటోలను గుడి వరకు దించేందుకై ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. రామచంద్రారెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, మఠం మేనేజర్ ఈశ్వరాచారి,అలాగే అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి




**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):**వేసవి తీవ్రత దృష్ట్యా పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి బి.వి నాగ సాయి కుమార్ సూచించారు. గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెం గ్రామ పంచాయతీని గురువారం జిల్లా పంచాయతీ అధికారి సందర్శించారు. సంపద తయారీ కేంద్రంను తనిఖీ చేసి చెత్త నుండి సంపద తయారీకి ప్రణాళిక బద్ధంగా సేకరణ చేసి మెరుగు పరచాలని పంచాయతీ అభివృద్ధి అధికారికి ఆదేశించారు. పంచాయతీలో మోడల్ అమృత్ సరోవర్ చెరువును సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్నీ, గ్రామా పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని తనిఖీ చేశారు. అవసరమైతే మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్, స్వచ్ఛ రథం వినియోగితపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

- గుంటూరులో విలియం షేక్స్పియర్ జయంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):**ప్రముఖ సాహితీవేత్త విలియం షేక్స్పియర్ జయంతి సందర్భంగా పుత్తూరులో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. లిఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...లి షేక్స్పియర్ కేవలం ఇంగ్లీష్ భాషకు పరిమితమైన రచయిత కాదని, ఆయన రచనల్లో సమాజం, వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, మానవ మనస్తత్వం యొక్క విభిన్న కోణాలు ప్రతిబింబిస్తాయని, ఆయన రచనలు ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ప్రతి పాత్రలో మనిషి స్వభావాన్ని అద్భుతంగా చిత్రీకరించిన గొప్ప నాటక కర్తగా షేక్స్పియర్ నిలిచారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. "ప్రపంచం ఒక వేదిక, అందులో మనుషులు నటులే" అనే ఆయన భావనలో ఉన్న లోతైన ఆధ్యాత్మికతను, విద్యార్థుల్లో సాహిత్యంపై ఆసక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. నేటి యువతలో చాలా మంది ఇంజనీరింగ్, వైద్య రంగాలవైపు మాత్రమే మొగ్గు చూపుతున్నారని, సాహిత్యాన్ని తక్కువగా చూడటం సమాజానికి నష్టకరమని పేర్కొన్నారు. సాహిత్యం చదవడం అనేది కేవలం ఒక కోర్సు కాదని, అది ఒక జీవన విధానం అని, దీనికి ప్యాషన్‌తో పాటు లోతైన ఆలోచన అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో ముందుకు సాగుతూ సమాజానికి సేవ చేయాలని, సాహిత్యం ద్వారా జీవితాన్ని అర్థం చేసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి

- కఠోర పరిశ్రమకు మారుపేరు భగీరథ మహర్షి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** కఠోర పరిశ్రమకు మారు పేరు భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. భగీరథ మహర్షి జయంతి వేడుకలు గురువారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి బి.సి సంఘాల నాయకులతో కలిసి భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగీరథుడు మహా జ్ఞాని, పరోపకారానికి పెట్టింది పేరు అన్నారు. దీక్షకు, సహనానికి ప్రతిరూపమని, ఎంత కష్టాన్నయినా భరించి అనుకున్నది సాధించే గొప్ప లక్షణం కలిగిన వ్యక్తి అన్నారు. భావి తరాలు భగీరథుని చరిత్రను మననం చేసుకుని స్ఫూర్తిని పొందాలని అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. కఠోర పరిశ్రమకు భగీరథ ప్రయత్నం చేశారని నానుడిని గుర్తు చేశారు. భగీరథుడు ఎంతో కష్టపడి దివి నుండి గంగను భువికి తీసుకొచ్చారని అన్నారు. యువత మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలని, కష్ట పడితే సాధించలేనిది ఏదీ లేదని గుర్తించాలని సూచించారు. యువతకు ప్రపంచంలో అనేక అవకాశాలు ఉన్నాయని, అందుకు అవసరమైన నైపుణ్యం సాధించాలని అన్నారు. భగీరథ మహర్షి వంటి మహానుభావుల జయంతి వేడుకలు నిర్వహించుకోవడం అంటే, వారిలో ఉన్న కష్టపడే తత్వం, త్యాగాలు, సమాజానికి అందించిన నైతిక విలువలు మననం చేసుకోవడం, వాటిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి, బి.సి సంఘాల నాయకులు వేములకొండ శ్రీనివాస్, జంపని నాగేశ్వర రావు, షేక్ షూకుర్, రాజకొండ నాగేశ్వర రావు, గొణుగుంట్ల సుధీర్, కె.వెంకయ్య, సందేటి సాంబశివరావు, కర్నాటి శివ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో మురుగు నీటి సమస్య నివారణకు ముందస్తు చర్యలు

- అధికారులను ఆదేశించిన కమిషనర్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):**రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగా గుంటూరు నగరంలో మురుగునీటి సమస్యల పరిష్కారానికి చేపట్టిన డ్రెయిన్ల పూడికతీత పనులు నాణ్యతతో, డ్రైన్ పూర్తి లోతు వరకు తీయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. నగరవ్యాప్తంగా ఉన్న సుమారు 3,129.45 కిలోమీటర్ల మొత్తం డ్రైనేజీ నెట్‌వర్క్‌ను దృష్టిలో ఉంచుకుని, అందులో సమస్యాత్మకమైన 179.45 కిలోమీటర్ల మేజర్ మరియు మీడియం డ్రెయిన్లలో 61 పనులను రూ.3.68 కోట్ల అంచనా వ్యయంతో ప్రాధాన్యత క్రమంలో పూడికతీత పనులు చేపట్టామని, మిగిలిన మైనర్ డ్రైన్లలో రోజువారీగా పారిశుధ్య కార్మికులు గ్యాంగ్ వర్క్ ద్వారా శుభ్రం చేసేలా ప్రజారోగ్య అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించామన్నారు. పూడికతీత పనులను వర్షాలకు ముందుగానే మే 31వ తేదీ లోపు పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడంతో పాటు పనులు చేసిన కాంట్రాక్టరే 90 రోజులపాటు నిర్వహణ భాధ్యత కూడా అప్పగిస్తూ స్పష్టమైన ఆదేశాలను అధికారులకు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో సమగ్రంగా పూడికతీత పనులు చేపట్టడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. పూడికతీసిన కాంట్రాక్టరే మరో 90 రోజులు భాధ్యత వహించేలా నిబంధన టెండర్ అగ్రిమెంట్ లోనే పొందుపరచడం వలన పనుల్లో భాధ్యతారాహిత్యం తగ్గుతుందన్నారు.

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 30 పనులను రూ.1.92 కోట్లు, పశ్చిమలో 23 పనులను రూ.1.26 కోట్లతో, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శివారు ప్రాంతాలలో 8 పనులను రూ.50.22 లక్షలతో పూడికతీత పనులకు ఆమోదం తెలిపామన్నారు. ప్రధాన కాలువలలో పేరుకుపోయిన సిల్ట్ తొలగించడానికి అధునాతన యంత్రాలను వినియోగిస్తున్నామని, క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ బృందాలు, స్థానిక పర్యవేక్షణ కమిటీలు కల్వర్టులు మరియు చౌక్ పాయింట్ల వద్ద నిరంతరం పరిశీలిస్తాయన్నారు. రోజువారీ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఎస్ఈని ఆదేశించారు.

భారీ వర్షాలు కురిసినా నగరంలో ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా, జనజీవనం సజావుగా సాగేలా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రజలు కూడా కాలువ వల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు వేయవద్దని విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి వర్యా ఎపిలో సినిమా పరిశ్రమకి ఊతమివ్వండి : మా-ఏపి దిలీప్ రాజా



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):**ఆంధ్రలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రా ప్రాంత సినిమారంగం సూచనలు పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా, ఎపిలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఊతమివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరో పర్యాయం మొర పెట్టుకుంటున్నామని, ప్రభుత్వాలు మారినా ఆంధ్రలో సినిమా బ్రతుకు చిత్రం అట్టర్‌ఫ్లాప్ అయ్యిందని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మా-ఎపి కార్యాలయశీలో గురువారశీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రలో పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనగా ఏపి సినీరంగంలో సైక్లోన్ కు సిగ్నల్ పడిందన్నారు.

మూడు మాసాల్లోగా ఆంధ్రాలో సినీపరిశ్రమ అభివృద్ధిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. రామోజీ ఫిలిశీ సిటీ మాదిరిగా అమరావతిలో ప్రభుత్వమే 'ఎన్టీఆర్ ఫిలిశీ స్టూడియోస్" ఏర్పాటు చేసి ఎఫ్.డి.సి యాజమాన్యంలో అద్దెలకు ఇవ్వడమనే ' మా' ప్రతిపాదనను పరిశీలించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఔత్సాహిక నిర్మాతలకు భవాని ద్వీపశీ, అరకు లోయ,సూర్యలంక బీచ్, కొండవీడు, లంబసింగి ప్రాంతాల్లో స్టూడియోల ఏర్పాటు, మౌలికసదుపాయాల కల్పన,నటీనటులకు సాంకేతిక నిపుణులకు నివాసస్థలాల కేటాయింపు లాంటి ప్రధాన అంశాలపై ప్రభుత్వం తగు కార్యాచరణ విధానం తక్షణమే ప్రకటిశీచాల్సిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రాలో ఆధార్ కార్డున్న సినిమా కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆహ్వానించి చర్చలు జరపాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దిలీప్ రాజా మీడియా ద్వారా మనవిచేశారు.

తెలంగాణలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేసుకుంటూ అక్కడి ప్రభుత్వానికే పన్నులు చెల్లిస్తున్న సినీ ప్రముఖులు ఆంధ్రాలో సిని పరిశ్రమ అభివృద్ధిపై మనసాక్షిగా ఎశీదుకు కృషి చేస్తారని దిలీప్ రాజా ప్రశ్నించారు. పెదరావూరు ఫిలిం స్టూడియోస్ మేనేజర్ పినపాటి సురేష్ బాబు మాట్లాడుతూ మూడు మాసాల్లో ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లభిశీచకపోతె ఆంధ్రాలో నివాసం ఉంటున్న నటీనటులు,సాంకేతిక నిపుణులు,సినీ కార్మికులతో కలసి నిరాహార దీక్షలు చేయడానిక్కూడ సిద్ధమని చెప్పారు. ఈలోగా సమస్యకు పరిష్కారశీ సియశీ చేస్తారని ఆశభావన్ని ఆయన వ్యక్తం ఛేశారు . సమావేశంలో మా-ఏపి సభ్యులు పాల్గొన్నారు.

# సత్రం కమిటీ గతపాలకమండలిపై... పెండ్యాల ప్యానల్ ప్రతిఘటన

- 26న,శ్రీవాసవీమాత సేవ సమిష్టిగా చేద్దామని పిలుపు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** ఆర్యవైశ్యులుదరికి ఇలువేలుపైన శ్రీవాసవీమాత జన్మదినోత్సవ ఆధ్యాత్మిక సేవలు సత్రం కమిటీ, ఎన్నికలకు నామినేషన్ వేసిన సభ్యులందరు సమిష్టిగా చేయాలని, ఇందుకు భిన్నంగా చేయాలనుకోవడం, విభజించే వారి నైజం చాటుతుందని,పెండేల వెంకట్రావ్ ప్యానల్, నూకల వేణుగోపాలరావు ఏకపక్ష విధానాన్ని ప్రతిఘడిస్తూ, ఆర్యవైశ్య ప్రముఖులు తమ విధానం మీడియా ద్వారా వెల్లడించారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలొని, సత్రం కమిటీ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలొ పెండేల వెంకట్రావు, తాతా శ్రీనివాసరావు, వుప్పల వరదరాజులు, దేసు శ్రీనివాసరావు,గొంట్లా వెంకటేశ్వర్రావు లు తమ సమిష్టి విధానాన్ని వివరించారు. ముఖ్యంగా గత కమిటీ అద్యక్షులు నూకల వేణుగోపాలరావు వైఖరిని ప్రతిఘడించారు. ఈనెల 26న, నిర్వహించే, శ్రీవాసవీమాత జన్మదినోత్సవ వేడుకలు, సత్రం కమిటీ ఎన్నికలకు పోటీ చేసిన, అభ్యర్దులు అందరు కలిసి సమిష్టిగా చేయాలని, ఒంటరి పెత్తనం సరికాదన్నారు. శ్రీవాసవీ మాత ఆర్యవైశ్యుల అందరికీ, ఇలవేలుపు అనే విషయం గుర్తించాలన్నారు. ఎన్నికల అంశానికి,వాయిదాలు, వేయడం, కోర్టుల నాశ్రయించడం, ఉన్నంత కాలం వారే సత్రం కమిటీకి అద్యక్షులుగా ఉండాలనే ఏక పక్ష నిర్ణయం సాగదన్నారు. సత్రం కమిటీ ఎన్నికలు ప్రకటించి, నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేసే సమయంలో, నూకల వేణు గోపాలరావు వెనకుండి, గుండా పిచ్చయ్య అనే జీవితకాల సభ్యుడిచేత కోర్టు లో, పిటీషన్ వేయించారని సభ్యులు ఆరోపించారు. అమ్మ వారి జన్మదిన ఆధ్యాత్మిక సేవ చేయడాని తాముకూడా అర్హులమేనని, అందరం కలిసి అమ్మ సేవ చేసుకుందాం, సత్రం కమిటీ ఎన్నికలు సవ్యంగా సాగేందుకు, మన సమస్యను, మనమే కూర్చుని మాట్లాడుకుందా, ఆర్యవైశ్యులందరూ ఆదివారం అమ్మ సేవకు ఆలయానికి విధిగా చేరుకోవాలనె విధానాన్ని ఉప్పల వరదరాజులు వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారిని తప్పించే విధానం వల్లనే, నూకల వేణు గోపాలరావు తమ వంటి కొందరిని పక్కన పెట్టాడనే భావన దేసు శ్రీనివాసరావు వ్యక్తం చేశారు. తమ విధానాన్ని భరిస్తు భజన చేసేవాళ్ళని దగ్గరకు తీయడం, విధానంలో లోపాన్ని సరిచేసుకో మన్న వాళ్ళను దూరం పెడుతూ నూకల వేణుగోపాలరావు ఏక పక్షంగా వ్యవహరించింది చాలన్నారు. తాత శ్రీనివాసరావు మాట్లాడుతు గడచిన సంవత్సరం నవంబర్ తొ పదవీకాలం ముగిసిన పాలకమండలి, బాద్యులు, సక్రమైన విధానం విస్మరించి అక్రమ పంధాలో వ్యవహరించే క్రమంలొ చోటు చేసుకున్న పరిణామాలు వివరిస్తు, శ్రీవాసవీమాత జన్మదినోత్సవ ఆధ్యాత్మిక సేవలోను అదే ధోరణి కొనసాగిస్తామంటే కుదరదని, ఇది రాచరిక వ్యవస్థ కాదన్నారు. అమ్మ సేవకు అందరు ఉండాలన్నదే తమ విధానం అన్నారు. ఆలయ గాలిగోపురం నుండి భక్తులు ఆలయంలోకి వెళ్ళడం ఆనవాయితీ అందుకు భిన్నంగా, ఇప్పటి వరకు వ్యవహరించారని, 9రోజులు నిర్వహించే శ్రీవాసవీమాత జన్మదినోత్సవ ఆధ్యాత్మిక సేవను, ఒక్క రోజుకు కుదించిన వేణు గోపాలరావు వ్యవహార శైలిని ప్రశ్నిస్తు, అందరం కలిసి అమ్మ సేవ చేద్దామనే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈసమావేశంలొ పెండేల వెంకట్రావు ప్యానల్ ను సమర్ధించే ఆర్యవైశ్య సంఘీయులు, పెద్దసంఖ్యలో పాల్గని అమ్మవారి జన్మదిన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.

## నగరంలో త్వరలో మరో ఏబీసీ సెంటర్



- ప్రతి రోజూ 50 కుక్కలకు సంతానోత్పత్తి నిరోధక వ్యాక్సిన్
- కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు
- ఏబీసీ సెంటర్ ను పరిశీలించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):**గుంటూరు నగరంలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక పొన్నూరు రోడ్డులోని ఏబీసీ (యానిమల్ బర్త్ కంట్రోల్) సెంటర్ ను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు ఈ సందర్భంగా కుక్కలకు వ్యాక్సినేషన్ ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ 50 కుక్కలకు వ్యాక్సిలేషన్ అందిస్తున్నారని, ఈ ప్రక్రియ సమర్థవంతంగా కొనసాగుతుందని తెలిపారు. వ్యాక్సినేషన్ పూర్తయ్యాక ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడ వదిలేస్తున్నారని చెప్పారు, గుంటూరు నగరంలో మరో ఏబీసీ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పిచ్చి కుక్కలుగానీ, ఏదైనా ప్రమాదకరమైన కుక్కలుగానీ కనిపిస్తే వెంటనే కార్పొరేషన్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మా కార్యాలయంలోనూ సంప్రదించవచ్చని చెప్పారు. వేసవి సెలవులు ఇచ్చిన నేపథ్యంలో పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వేళల్లో పిల్లలను బయటికి పంపించవద్దన్నారు. మారుమూల శివారు ప్రాంతాల్లో నివసించేవారు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కుక్కల నియంత్రణ విషయంలో నగరపాలక సంస్థ అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించిన కమిషనర్



- అభినందించిన పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):**ఆస్తి పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధనపై జిఎంసి కమిషనర్ ని అభినందించిన రాష్ట్ర పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ గుంటూరు నగరపాలక సంస్థ మరోసారి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభాపురస్కారాన్ని అందుకుంది. గురువారం విజయవాడలోని ది స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్స్ లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 పై జరిగిన రాష్ట్రస్థాయి కమిషనర్ల వర్క్ షాప్ లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రస్థాయిలో గుంటూరు నగరపాలక సంస్థ అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, సిడిఎంఎ సంపత్ కుమార్ లు గుంటూరు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కి ప్రశంసా పత్రం, షీల్డ్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను వసూళ్లలో 2026-27లో గత సంవత్సరంతో పోలిస్తే 5 శాతం రాయితీతో వసూళ్లలో జిఎంసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇందులో నగరంలోని పన్ను చెల్లింపుదారులు చొరవతో పాటు జిఎంసి రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శుల సమిష్టి కృషి ఉందని, వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. నగరాభివృద్ధిలో ఆస్తి పన్ను వసూళ్లు ఎంతో కీలకమని, రాష్ట్ర స్థాయి గుర్తింపుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్ను మరింత స్ఫూర్తితో వసూళ్లు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. నగర ప్రజలు కూడా మరో 8 రోజుల్లో ముందస్తుగా చెల్లించే ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీ, పాత బకాయిలు ఏక మొత్తంగా చెల్లింపులో వడ్డీపై 50 శాతం రాయితీ గడువు ముగుస్తున్నందున ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇ.వి.యం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):**గుంటూరులో ఉన్న ఇ.వి.యం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ గురువారం తనిఖీ చేశారు. గోడౌన్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను, గార్డ్ రూంల పరిస్థితి, సీసీటీవీలో పనితీరు, ఇన్వర్టర్ స్థితి క్షుణ్ణంగా పరిశీలించారు. అనుక్షణం అప్రమత్తంగా పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక శాఖ అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మల్లీశ్వరి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఎస్.ఇ, గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## ఉప్పలపాటి శ్రీనివాసరాజును సన్మానించిన కేంద్ర మంత్రి భూపతిరాజు



**విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన బీజేపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ఉప్పలపాటి శ్రీనివాసరాజును గురువారం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఉప్పలపాటి శ్రీనివాసరాజు న్యాయవాదుల సంక్షేమం, వృత్తిపరమైన విలువల పరిరక్షణ కోసం ఉత్తమ సేవలు అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

బార్ కౌన్సిల్ వంటి ప్రతిష్టాత్మక వేదికలో సేవలందించే అవకాశం రావడం అభినందనీయమని పేర్కొంటూ, న్యాయవాదుల హక్కులు, సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, మీడియా విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ కిలారు దిలీప్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ జేఏసీ అమరావతి



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనిల్ చంద్ర పునీతను గురువారం విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, త్వరలో నిర్వహించబడనున్న స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు ఉద్యోగులు సంపూర్ణ సహకారం అందిస్తారని తెలిపారు. ఎన్నికల విధుల్లో నియమితులయ్యే ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల కమిషన్ ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, సమర్థతతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని ప్రతినిధులు సూచించారు. ఎన్నికల సమయంలో విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా ఎన్నికల ప్రక్రియ మరింత సజావుగా సాగుతుందని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, రాష్ట్ర కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.వి. నర్సయ్య, రాష్ట్ర ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన మఠాధిపతి



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి 333 వ ఆరాధన గురుపూజ మహోత్సవాలలో భాగంగా 26 తేదీ ఆదివారం వైశాఖ శుద్ధ దశమి రోజు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్రమైన రోజు కావున స్వామి వారి భక్తులు అత్యధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి వస్తారు . కావున స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు మరియు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మాలా దీక్ష తీసుకున్న స్వాములకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు మరియు స్వామివారి దీక్ష తీసుకున్న వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని క్యూ లైన్ లో వచ్చే భక్తులందరికీ కూడా మజ్జిగ మరియు త్రాగునీరు అందేలా చూడాలని మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి గారికి మఠం మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వేంకటాద్రి స్వాముల వారు ఆదేశించారు. భక్తులకు ఏర్పాటుచేసిన క్యూలైన్లు మరియు కళ్యాణకట్ట మరియు భక్తుల విశ్రాంతిభవనం వాటన్నిటినీ కూడా పర్యవేక్షించి మఠం పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అక్కడ ఉన్న సిబ్బందికి ఆదేశించారు.

## విజయ పతాకంతో తిరిగిరావాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** పారా సిట్టింగ్ క్రికెట్ లో గుంటూరు జిల్లా నుంచి టీమ్ ఇండియా కు ఎంపికైన కంఠ ఈశ్వరరావు, షేక్ నాగూర్ వల్లి, బండపల్లి మహేష్, బండారు దుర్గారావులను అభినందించిన జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ. టీమ్ ఇండియాకు ఎంపికైన అభ్యర్థులు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు మర్యాదపూర్వకంగా కలిసారు. విజయ పతాకతో తిరిగిరావాలని జిల్లా కలెక్టర్ ఆకాక్షించారు.

## వేదాలే భారతీయ సంస్కృతికి ప్రాణాధారం : కేంద్ర మంత్రి భూపతిరాజు

- కొలనుకొండలో ఘనంగా ముగిసిన కృష్ణా-గుంటూరు మండల వేద విద్వత్ ప్రవర్ధక పరీక్షా సభలు



**గుంటూరు, తాడేపల్లి, (జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ సంస్కృతికి, హిందూ ధర్మానికి వేదాలే మూలస్తంభాలని, సనాతన ధర్మ పరిరక్షణకు వేద విద్యను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు.

తాడేపల్లి మండలం కొలనుకొండ గ్రామంలోని కంచి కామకోటి పీఠంలో చింతపల్లి సుబ్రహ్మణ్య శర్మ అధ్యక్షతన నిర్వహించిన కృష్ణా-గుంటూరు మండల వేద విద్వత్ ప్రవర్ధక పరీక్షా సభల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మతో పాటు విజయవాడ దుర్గా మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, దేశంలో హిందూ సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీయడానికి కొన్ని విదేశీ శక్తులతో పాటు అంతర్గత శక్తులు కూడా కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా వేద విద్యను కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచ దేశాల్లో హిందూ సమాజం గర్వంగా తలెత్తుకుని నిలబడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గత పాలకులు ఓట్ల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం మతమార్పిడులను ప్రోత్సహించారని, ప్రస్తుతం 'ఘర్ వాపసి' ద్వారా తిరిగి సనాతన ధర్మంలోకి వచ్చే పరిస్థితి నెలకొందని అన్నారు.

వేద విద్యను అభ్యసించిన విద్యార్థులు సమాజాభివృద్ధి, దేశాభివృద్ధికి తోడ్పడటంతో పాటు సనాతన ధర్మ పరిరక్షణలోనూ కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

అనంతరం విద్వత్, ప్రవర్ధక పరీక్షల్లో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ దుర్గగుడి స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, వేద పండితులు చింతపల్లి ఆంజనేయ ఘనపాటి, చిల్లా బాలయ్య సోమయాజులు, చింతపల్లి నరసింహామూర్తి అవధాని, కుప్పా జనార్ధన శర్మతో పాటు పెద్ద సంఖ్యలో వేద విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు మంత్రి కందుల దుర్గేష్ నివాళి

- మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన మంత్రి దుర్గేష్.. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మాజీ సీఎం భాస్కరరావు సేవలు చిరస్మరణీయం: కందుల దుర్గేష్



**హైదరాబాద్/ అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నాదెండ్ల భాస్కరరావు అంత్యక్రియల సందర్భంగా రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఆయనకు ఘన నివాళులర్పించారు. గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్ నివాసానికి చేరుకున్న మంత్రి దుర్గేష్ మాజీ సీఎం భాస్కరరావు పార్థివదేహంపై పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఈ క్లిష్ట సమయంలో భగవంతుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.. అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాప్రతినిధిగా, ముఖ్యమంత్రిగా నాదెండ్ల భాస్కరరావు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఈ తీవ్ర విషాదం నుండి వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జగన్ ఫ్యాక్షన్ రాజకీయానికి బడుగులే సమిధలు

- ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ విమర్శ



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టీడీపీ ఉత్తమ నాయకులను, కార్యకర్తలను తయారు చేస్తుంటే వైసీపీ హంతకుల ఫ్యాక్టరీగా మారిందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ గురువారం వ్యాఖ్యానించారు. జగన్ కు ఆది నుంచి శవ రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందన్నారు. తండ్రి శవంతో కొద్దికాలం బాబాయ్ గొడ్డలిపోటుతో మరికొన్ని రోజులు శవ రాజకీయాలు చేశారన్నారు. దళిత బిడ్డ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును నెత్తినపెట్టుకుని రాజకీయాలు చేస్తున్న జగన్ ది సైకోయిజమని మండిపడ్డారు. హత్యలు చేయడం సాక్షులను లోబరుచుకోవడం వినకుంటే వారి కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. చివరికి సహకరించిన పోలీసులను అధికారులను సైతం బెదిరించడానికి వెనుకాడడం లేదన్నారు. నేడు ఎమ్మెల్సీ అనంతబాబు కూడా అదే రీతిలో సాక్షులను బెదిరించాడన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని హంతకులను రౌడీలను విడిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాక్షులు ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని వారికి పోలీసులు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. వైసీపీ నాయకులు రప్పా రప్పా అంటూ హత్యలకు దౌర్జన్యాలకు పాల్పడడం క్షమించరాని నేరమని మోహనకృష్ణ మండిపడ్డారు. జగన్‌రెడ్డి అధికార దాహానికి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు బలైపోతున్నారన్నారు. పెద్దదస్తగిరి డ్రైవర్ సుబ్రహ్మణ్యం అమర్నాథ్ గౌడ్ సింగయ్య లాంటి వారందరూ అణగారిన వర్గాలకు చెందిన వారే వైసీపీ అకృత్యాలకు బలైపోయారన్నారు. టీడీపీ నాయకులుగాని కార్యకర్తలుగాని రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని వైసీపీ కార్యకర్తలు గమనించాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ఉత్తమ నాయకులను కార్యకర్తలను తయారు చేస్తుంటే వైసీపీ హంతకుల ఫ్యాక్టరీగా మారిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పెద్ద దస్తగిరి కుటుంబాన్ని కడపలో పర్యటిస్తున్న జగన్ రెడ్డి ఎందుకు పరామర్శించలేదని మోహనకృష్ణ ప్రశ్నించారు. శవ రాజకీయాలు జగన్ కు అలవాటేనని కాని బీసీ సామాజిక వర్గానికి చెందిన పెద్ద దస్తగిరి కుటుంబాన్ని మాత్రం ఓదార్చలేదని అన్నారు. పెద్ద దస్తగిరి భార్యకు సమాధానం చెప్పే ధైర్యం లేకే జగన్ ముఖం చాటేశారని మండిపడ్డారు. నీ కోసం నా భర్త చేయరాని పనులన్నీ చేస్తే... నా పసుపు కుంకుమలను చెరిపేస్తావా? అని పెద్ద దస్తగిరి భార్య రవణమ్మ అడిగే ప్రశ్నకు జగన్ వద్ద సమాధానం లేదన్నారు. అందుకే ఆయన పెద్ద దస్తగిరి కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు. జగన్ అనే విషనాగు పడగ నీడలో ఉన్నామనే విషయాన్ని వైసీపీ కార్యకర్తలు త్వరగా గుర్తించాలని, లేందటే పెద్ద దస్తగిరికి పట్టించిన గతే వారికీ పట్టిస్తారని మన్నమోహనకృష్ణ హెచ్చరించారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ



**చేబ్రోలు, (జర్నలిస్ట్ ఫైల్):** ఈనెల 25న నిర్వహించనున్న ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీకి సంబంధించిన బ్యానర్, గోడప్రతులు, కరపత్రాలను చేబ్రోలు మండల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు.

తహసీల్దార్ కల్లెం శ్రీనివాస శర్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రజల్లో మలేరియా వ్యాధిపై అవగాహన పెంపొందించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు.

2008 నుంచి ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, మలేరియా నివారణ, నియంత్రణ, నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడమే దీని ప్రధాన లక్ష్యమని వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, దోమల వ్యాప్తిని అరికట్టడం ద్వారా మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని సూచించారు.

ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించి, జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ జానీ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అందె బాలచంద్రమౌళి, సూపర్వైజర్ బేతాళ కృష్ణమోహన్, హెల్త్ అసిస్టెంట్ కొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, కారుమూరు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల కుటుంబాన్ని పరామర్శించిన పీవీఎన్ మాధవ్



**హైదరాబాద్, (జర్నలిస్ట్ ఫైల్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతికి ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న నాదెండ్ల మనోహర్ నివాసానికి వెళ్లిన ఆయన, భాస్కరరావు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన పీవీఎన్ మాధవ్, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని చివరి వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాదెండ్ల భాస్కరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విశిష్ట స్థానం సంపాదించుకున్న నాయకుడని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ, పరిపాలనలో ప్రదర్శించిన నిబద్ధత చిరస్మరణీయమని పేర్కొన్నారు.

సీనియర్ రాజకీయవేత్తగా, ప్రజాప్రతినిధిగా ఆయన చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. భాస్కరరావు మరణం రాష్ట్రానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

- తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** 2025లో బదిలీ అయ్యి ఇప్పటికీ రిలీవ్ కాకుండా పాత పాఠశాలల్లోనే విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేసి, వారు బదిలీ పొందిన కొత్త పాఠశాలల్లో కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) రాష్ట్ర విద్యాశాఖను డిమాండ్ చేసింది.

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వర్లు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఉపాధ్యాయులను విద్యా సంవత్సరం చివరిలో రిలీవ్ చేసి కొత్త పాఠశాలల్లో కొనసాగించే విధానం అమల్లో ఉండేదని గుర్తుచేశారు.

అయితే ఈసారి అలాంటి చర్యలు ఇప్పటివరకు చేపట్టకపోవడం వల్ల పలువురు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బదిలీ ఉత్తర్వులు జారీ అయినప్పటికీ పాత పాఠశాలల్లోనే కొనసాగాల్సి రావడం వల్ల పరిపాలనా పరంగా, వ్యక్తిగతంగా సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.

గతంలో అమలైన సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, బాధిత ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి కొత్త స్థానాల్లో విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే బదిలీల ప్రక్రియకు అర్థం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి



- కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు

**నందిగామ, (జర్నలిస్ట్ ఫైల్):** రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు సూచించారు.

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరావు ఆధ్వర్యంలో నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వై.వి. సుబ్బారావు మాట్లాడుతూ, రాష్ట్ర పార్టీ ఆమె సేవలను గుర్తించి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడం గర్వకారణమని పేర్కొన్నారు. పదవీకాలంలో రైతుల సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరించాలని, వారికి న్యాయమైన ధరలు, అవసరమైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

మార్కెట్ యార్డ్‌లో పారదర్శకత, సమర్థవంతమైన నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఉపయోగపడే విధంగా అన్ని వసతులను మెరుగుపరచాలని కోరారు. నందిగామ మార్కెట్ యార్డ్‌ను ఆదర్శవంతమైన కేంద్రంగా తీర్చిదిద్దేలా నాయకత్వం వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫైనల్స్‌ను తలపించిన మంగళగిరి వాలిబాల్ లీగ్-4

- నాలుగవ రోజు,12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు ప్రేక్షకులను అలరించిన పోటీలు
- సురేష్ యూత్ మోరంపూడి, స్టార్ యూత్ నవులూరు, బీజేఆర్ యూత్ పెద వడ్లపూడి, మన్నం అశోక్ యూత్ ఈమని, కట్టెపోగు రాజీవ్ యూత్ బీజేఆర్ నిడమర్రు, టీమ్ హల్క్ రత్నాల చెరువు జట్ల విజయాలు



**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్):** తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో కొనసాగుతున్న మంగళగిరి వాలిబాల్ లీగ్-4 టోర్నమెంట్ నాలుగవ రోజు ఫైనల్స్ ను తలపించేలా కొనసాగాయి. మొత్తం 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా నిర్వహించబడ్డాయి. మంత్రి నారా లోకేష్ సహకారం తో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సంబరాలలో భాగంగా వాలీబాల్ లీగ్ 4 నిర్వహణ అవేంజెర్స్ నవులూరు మరియు సురేష్ యూత్ మోరంపూడి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సురేష్ యూత్ మోరంపూడి జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించింది. స్టార్ యూత్ నవులూరు మరియు సీకే హై స్కూల్ జట్ల మధ్య జరిగిన పోటీలో స్టార్ యూత్ నవులూరు టీమ్ గెలుపొందింది. బీజేఆర్ యూత్ పెదవడ్లపూడి మరియు ఆల్ స్టార్స్ చినకాకాని జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బీజేఆర్ యూత్ పెదవడ్లపూడి టీమ్ విజయం సాధించింది. మన్నం అశోక్ యూత్ ఈమని మరియు ఫ్యాక్టరీ బుల్స్ తాడేపల్లి టౌన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మన్నం అశోక్ యూత్ ఈమని టీమ్ ఆధిపత్యం చాటింది.

కట్టెపోగు రాజీవ్ యూత్ బీజేఆర్ నిడమర్రు మరియు వల్లభనేని వెంకటరావు యూత్ జట్ల మధ్య జరిగిన పోటీ ఫైనల్స్ తలపించేలా జరుగగా హోరాహోరీ పోరులో కట్టెపోగు రాజీవ్ యూత్ బీజేఆర్ నిడమర్రు టీమ్ విజయం సాధించింది, టీమ్ హల్క్ రత్నాల చెరువు మరియు లెవెన్ రైజర్స్ కృష్ణాయపాలెం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమ్ హల్క్ రత్నాల చెరువు టీమ్ గెలుపొందింది.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు మరియు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొని పోటీలను ఆసక్తిగా వీక్షించారు. మంగళగిరి వాలిబాల్ లీగ్-4 టోర్నమెంట్ రోజురోజుకు మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది.

పోటీలలో గెలుపొందిన విజేతలకు నారా లోకేష్ స్ఫూర్తితో ప్రథమ బహుమతి కింద లక్షన్నర రూపాయలను అరవపల్లి శ్రీనివాసరావు, ద్వితీయ బహుమతి కింద లక్ష రూపాయలు కోగంటి ప్రసాద్ తృతీయ బహుమతి కింద 50 వేలు నగదును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు ల సహకారంతో నగదు బహుమతులు అందించనున్నారు.

ఈవెంట్ స్పాన్సర్లు గా శ్రీ శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, తెనాలి డబల్ హార్స్ గ్రూప్, సిగ్నేచర్ డైన్, మంగళాద్రి డెవలపర్స్, సెలారా ఫైన్ జ్యూవెలరీ, మాన్విక్ హ్యాండీక్రాఫ్ట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం నిరంతరయంగా అందించడం జరుగుతుంది. టోర్నమెంట్ వాటర్ బాటిల్స్ స్పాన్సర్ గా జీ సత్యన్నారాయణ, ఫుడ్ స్పాన్సర్ గుత్త కిషోర్, స్నాక్స్ స్పాన్సర్ గా షేక్ రియాజ్ లు తమ సేవలను అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467